నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్

# డిమాట్ అకౌంట్ దారులకు ఇ-మార్గదర్శిని

## విషయ క్రమం


| | |
|---|---|
| ముందుమాట | 4 |
| మౌలికాంశాలతో ప్రారంభిద్దాం | 5 |
| కాపిటల్ మార్కెట్ అంటే ఏమిటి? | 5 |
| సెక్యూరిటీలు అంటే ఏమిటి? | 6 |
| సెక్యూరిటీల ప్రాథమిక, గౌణ మార్కెట్ అంటే ఏమిటి? | 6 |
| కాపిటల్ మార్కెట్లలో SEBI పాత్ర ఏమిటి? | 7 |
| కాపిటల్ మార్కెట్లలో NSDL పాత్ర ఏమిటి? | 7 |
| డిమాట్‌ను అర్థం చేసుకోవడం | 9 |
| డిమాట్ అంటే ఏమిటి? | 9 |
| డిపాజిటరీ అంటే ఎవరు? | 9 |
| డిపాజిటరీ అకౌంట్ అంటే ఏమిటి? | 9 |
| డిపాజిటరీ భాగస్వామి అంటే ఎవరు? | 10 |
| డిమాట్ అకౌంట్ ఉండటం వల్ల లాభాలేవి? | 10 |
| NSDL అందించే సేవలు | 12 |
| డిమాట్ అకౌంట్ తెరవడం | 12 |
| డిమాట్ అకౌంట్ యొక్క మౌలిక సేవలు | 19 |

సెక్యురిటీల డిమెటీరియలైజేషన్ 21

సెక్యురిటీల రిమెటీరియలైజేషన్ 28

సెక్యూరిటీల బదిలీ, మార్కెట్ వాణిజ్యాల పరిష్కారాలు 29

సెక్యురిటీల ప్రసారం 36

నామినేషన్ 41

సెక్యురిటిలను కుదువ పెట్టడం, తనఖా పెట్టడం 44

సెక్యురిటిలను అప్పుగా ఇవ్వడం, అప్పుగా తీసుకోవడం 49

డిమాట్ అకౌంట్ కోసం పవర్ అఫ్ అటార్నీని ఉపయోగించడం 51

NSDL యొక్క ఇ-సేవలు 54

SPEED -e 54

IDeAS 56

NSDL మొబైల్ ఆప్ 56

ఇ-వోటింగ్ 56

NSDL అందించే ఇతర ఉపయోగ కరమైన సేవలు 57

NSDL కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ 57

SMS అలర్ట్ సౌకర్యం 58

డిమాట్ అకౌంట్‌లో ముచ్యువల్ ఫండ్ యూనిట్లను ఆపి ఉంచడం 61

డిమాట్ అకౌంట్‌లో మార్పులు/ అధునాతనత 64

డిమాట్ అకౌంట్ లో కార్పోరేట్ లాభాలను ఉపయోగించుకోవడం 68

NSDL సేవల చార్జీలు 70

మీ డిమాట్ అకౌంట్ ను సంరక్షించుకోవడం 71

మరింత సమాచారం 76

అందుకోని డివిడెండ్లు/ షేర్ లకోసం దావా వేయడం 76

సెక్యూరిటీల బదిలీకి డిమాట్ అవసరం 78

పెట్టుబడిదారు అవగాహన కార్యక్రమం 79

పెట్టుబడిదారులకోసం NSDL న్యూస్ లెటర్ 79

వ్యథా నివారణ 80

ఇతర పెట్టుబడిదారు కేంద్రిత సేవలు 80

నేషనల్ స్కిల్స్ రిజిస్ట్రీ [NSR] 80

KYC రిజిస్ట్రేషన్ ఏజెన్సీ [KRA] 81

నేషనల్ అకాడమిక్ డిపాజిటరి [NAD] 81

NIR అకౌంట్ [ఇన్స్యూరన్స్ అకౌంట్] 81

NSDL ను సంప్రదించండి 82

ఉపయోగకరమైన లింక్లు 85

ఉపయోగించిన సంకేతాక్షరాలు 86

# ముందు మాట

NSDL పట్ల మీరు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు.

భారత దేశంలో ప్రధానమైన డిపాజిటరీగా NSDL కార్యక్రమాలను నవంబరు, 1996 నుండి ప్రారంభించింది. అప్పటినుండి NSDL డిపాజిటరీ వ్యవస్థను ఉపయోగించుకొంటున్న వారి సంఖ్య క్రమగా పెరుగుతూ ఉంది. NSDL డిపాజిటరీ వ్యవస్థను ప్రస్తుతం ఉపయోగించుకొంటున్న వారిది, భవిష్యత్తులో ఉపయోగించు కోబోయే వారికి లభ్యమయ్యే సౌకర్యాలు, లాభాల పట్ల అవగాహన కల్పించడానికి, NSDL డిపాజిటరీ వ్యవస్థను ఉపయోగించడంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియ జేయడానికి ప్రయత్నిస్తున్నాం.

ప్రతి భారతీయుడు కేవలం పెట్టుబడిపెట్టేవాడుకాకుండా 'వివేకవంతుడైన పెట్టుబడిదారు' కావాలని NSDL విశ్వసిస్తుంది. ఈ చిన్న పుస్తకాన్ని చదవడం పట్ల మీదు చూపుతున్న ఉత్సాహం ఎంతో ముదావహం. 'వివేకవంతుడైన పెట్టుబడిదారు'గా మీరు తయారు కావడానికి ఈ పుస్తకంలో ఇచ్చిన సమాచారం తోడ్పడుతుంది.

NSDLను పరిచయం చేస్తూ, మీరు NSDL డిమాట్ అకౌంట్‌ను తెరచిన వంటనే లభ్యమయ్యే వివిధ సేవలను ఈ పుస్తకంలో తెలిపాం. మీకు ఇంకా ఎక్కువ సమాచారం కావాలన్నా , లేదా ఏదైనా వివరణలు కావాలన్నా మమ్మల్ని సంప్రదించడానికి వెనుకాడకండి. ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగు పరచడానికి మీ సూచనలు, ప్రతిస్పందనలను అందిస్తారని ఆశిస్తున్నాం.


భవదీయులు

NSDL బృందం

# మౌలికాంశాలతో

## కాపిటల్ మార్కెట్ అంటే ఏమిటి?

మామూలు మాటలలో చెప్పవలెనంటే 'కాపిటల్ మార్కెట్ అంటే తమతమ వ్యాపార ప్రయోజనాల కోసం నిధులు కావలసిన వారు, ఆయా నిధులను సమకూర్చడానికి సిద్ధంగా ఉన్న వారి కోసం వెతికే పెట్టుబడుల లేదా నిధుల మార్కెట్. దీనినే మరోవిధంగా చెప్పాలంటే 'విత్తపరమైన సాధనాలు అమ్మడం, కొనడంలో వ్యక్తులు నిమగ్నమై ఉండే మార్కెట్ కాపిటల్ మార్కెట్. దీనిలో రెగ్యులేటర్ [SEBI], స్టాక్ ఎక్స్ఛేంజిలు [NSE/BSE మొదలైనవి] డిపాజిటరీలు [NSDL/CDSL], ఇతర మధ్య వర్తులైన స్టాక్ బ్రోకర్లు, డి.పి. లు, కస్టోడియన్లు, ఆర్.టి.ఏ. లు, మర్చంట్ బాంకర్లు మొదలైన వారు భాగస్వాములు. భారతీయ కాపిటల్ మార్కెట్ల స్థూల నిర్మితిని పటం సంఖ్య 1 లో చూడవచ్చు.




**పటం 1**

## సెక్యురిటీలు అంటే ఏమిటి?

కాపిటల్ మార్కెట్‌లో లావాదేవీలు జరిపే వివిధ రకాల విట్ట పరమైన సాధనాలే సెక్యురిటీలు. వీటి ద్వారానే నిధులు కావలసిన వారికి నిధులను అందజేసేవారు నిధులను ఇస్తారు. దీనిని ఒక ఉదాహరణ ద్వారా అర్థం చేసుకొందాం. శ్రీ ఏ. అనే వ్యక్తి ఏ.బి.సి. లిమిటెడ్ కంపినీకి మానేజింగ్ డైరెక్టర్, వ్యాపారవేత్త. అతడు ఏ.బి.సి లిమిటెడ్ పేరిట ఒక కొత్త సిమెంట్ ప్లాంట్ ను ప్రారంభించాలని అనుకొన్నాడు. దీనికి కావలసిన భారీ మొత్తంలో ద్రవ్యం (పెట్టుబడి) అతని వద్ద లేదు. ఏ. బి. సి లిమిటెడ్ కూడా సమకూర్చుకోలేదు. అందువల్ల నిధులకు బదులుగా ఈక్విటీ షేర్లను ఇస్తామని కాపిటల్ మార్కెట్ లోకి ప్రవేశించాడు. ఈ పని 'ప్రారంభంలో ప్రజలకిచ్చే ఆఫర్' (Initial Public Offer or IPO) గా ప్రారంభమవుతుంది. ('ప్రారంభం' ఎందుకంటే ఏ.బి.సి లిమిటెడ్ మొట్టమొదటిసారి ప్రజల నుండి నిధులను కోరుతున్నది.) అంగీకరించిన ధరను చెల్లించి ప్రజలు షేర్ల కోసం దరఖాస్తు చేసుకొంటారు. ప్రక్రియలన్నీ ముగిసిన తరవాత కంపినీ తన బాంకు అకౌంట్‌లోకి నిధులను చేర్చుకొని, దరఖాస్తుదారులకు షేర్లను కేటాయించడం ద్వారా వారిని కంపినీలో షేర్ హోల్డర్లుగా మారుస్తుంది.

పైన పేర్కొన్న షేర్ ఒక రకమైన సెక్యురిటీ. డిబెంచర్లు, బాండులు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ లు, వాణిజ్య పత్రాలు, డిపాజిట్ లు , ధ్రువ పత్రాలు, గవర్నమెంట్ సేక్యురిటీలు మొదలైన మరికొన్ని ఉదాహరణలు.

## సెక్యూరిటీల ప్రాథమిక, గౌణ మార్కెట్ అంటే ఏమిటి?

షేర్లను, లేదా సెక్యురిటిలను ఇష్యూ చేసేవారు ప్రజలకు అందించే మార్కెట్ ను 'ప్రాథమిక మార్కెట్' అని అంటారు. ఇష్యూ ఐన సెక్యూరిటీల వ్యాపార మార్కెట్ స్థలం (అమ్మడం, మరియు కొనడం) స్టాక్ ఎక్స్ఛేంజిని 'గౌణ మార్కెట్' అంటారు. SEBI లో రిజిస్టర్ ఐన స్టాక్ బ్రోకర్ ద్వారా గాని లేదా BSE, NSE వంటి స్టాక్ ఎక్స్ఛేంజిలు అందజేసే రంగస్థలం ద్వారా గాని షేర్ హోల్డర్ తన షేర్ లను అమ్మడానికి పెట్టవచ్చు.

తన స్టాక్ బ్రోకర్ ద్వారా మార్కెట్ ధరను చెల్లించి ఎవరైనా సరే ఈ షేర్ లను కొనవచ్చు.

## కాపిటల్ మార్కెట్లలో SEBI పాత్ర ఏమిటి?


SEBI లేదా సెక్యురిటీస్ అండ్ ఎక్స్ఛేంజి బోర్డు అఫ్ ఇండియా, భారత దేశంలోని కాపిటల్ మార్కెట్లను నియమబద్ధం చేస్తుంది. దీనిని ఒక నాన్ స్టాట్యూటరీ సంస్థగా 1988లో రూపొందించారు. సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా చట్టం–1992 చేసిన తరువాత 1992లో ఇది ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థగా ఏర్పడింది. దీనికి సెక్యూరిటీల మార్కెట్‌ను నియమబద్ధం చేయడానికి సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టిన వారి హక్కులను రక్షించడానికి సెక్యూరిటీల మార్కెట్ అభివృద్ధిని ప్రోత్సహించడానికి చట్టబద్ధమైన అధికారాలు ఉంటాయి. కాపిటల్ మార్కెట్‌లో వివిధ మార్కెట్ మధ్యవర్తులను రిజిస్టర్ చేయడానికి నిరంతరం పర్యవేక్షించడం ద్వారా అందరూ మార్కెట్ మధ్యవర్తులను నియమబద్ధం చేయడానికి, ప్రమాణాలను ఉల్లంఘించిన మార్కెట్ మధ్యవర్తులను శిక్షించడానికి SEBI కి అధికారాలు ఉంటాయి.

## కాపిటల్ మార్కెట్లలో NSDL పాత్ర ఏమిటి?

1996లో స్థాపించబడిన NSDL ప్రస్తుతం ప్రపంచంలోని అతిపెద్ద డిపాజిటరీలలో ఒకటిగా ప్రఖ్యాతి వహించింది. ఒక డిపాజిటరీగా షేర్లను ఇతర రకాల సెక్యూరిటీలను ఎలక్ట్రానిక్ రూపంలో అంటే డీమెటీరియలైజ్ రూపంలో పెట్టడానికి సామర్థ్యం కలుగజేస్తుంది. డిమాట్ అకౌంట్‌ను తెరవడం ద్వారా ఎవరైనా తమ సెక్యూరిటీలను ఎలక్ట్రానిక్ రూపంలో పెట్టుకోవచ్చు. తమ సెక్యూరిటీని తమ డిమాట్ అకౌంట్ నుంచి మరొకరి డిమాట్ అకౌంట్‌కు బదిలీ చేయవచ్చు.

కాపిటల్ మార్కెట్‌లలో డిపాజిటరీకి వివిధ ఇతర స్టేక్ హోల్డర్స్‌కు మధ్యగల సంబంధాలను పటం–2లో చూపడం అయింది.

## NSDL డిపాజిటరీ వ్యవస్థ




**పటం - 2**

భారతీయ కాపిటల్ మార్కెట్లకు NSDL చేసిన సేవ ఫలితంగా ప్రపంచంలోని లీడింగ్ కాపిటల్ మార్కెట్లలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రఖ్యాతి వహించింది. వివిధ ప్రాడెక్టులు, సర్వీసులకు సంబంధించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పాటించడం వల్ల దేశంలో నలుమూలలకు విస్తరించడమే కాక పెట్టుబడిదారులు ఇతర మధ్యవర్తుల విశ్వాసాన్ని చూరగొన్నది. తద్వారా 'Technology Trust and Reach' అనే శీర్షికకు తగినట్టుగా వ్యవహరిస్తోంది.

NSDL తనకు గల 275 డి.పి. (డిపాజిటరీ పార్టిసిపెంట్స్)లు గల నెట్‌వర్క్‌తో పెట్టుబడిదారులకు స్టాక్ బ్రోకర్లకు, స్టాక్ ఎక్స్ఛేంజీలకు, కస్టోడియన్లకు, మొదలైన వారికి వివిధ రకాల సేవలను అందజేస్తున్న. ఎన్నో పెద్ద పెద్ద బ్యాంకులు (నేషనలైజ్డ్, ప్రైవేట్, సహకార) స్టాక్ బ్రోకర్లు, విత్త సంస్థలు డి.పి.లు NSDL లో చేరినాయి. NSDL యొక్క డి.పి.లు దేశంలో 30,700 కంటే ఎక్కువ సేవా కేంద్రాల ద్వారా పనులు నిర్వర్తిస్తున్నాయి. కొన్ని ఇతర దేశాలలో కూడా ఉన్నాయి. NSDL డి.పి.ల జాబితాను వారి సేవా కేంద్రాలను https://nsdl.co.in/dpsch.php. #లో లభ్యమవుతాయి.

# డిమాట్‌ను అర్థం చేసుకోవడం

## డిమాట్ అంటే ఏమిటి?

సెక్యూరిటీలను ఎలక్ట్రానిక్ రూపంలో పెట్టుకొనే రూపమే డిమాట్. ఇది పేపర్ రూపంలో సెక్యూరిటీలను పెట్టడానికి చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ రూపం.

## డిపాజిటరీ అంటే ఎవరు?

డిపాజిటరీ షేర్ల బ్యాంకు వంటిది. మనం మన డబ్బును బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్‌లో పెటుకొన్నట్టు గానే డిపాజిటరీ లో తెరచిన డీమాట్ అకౌంట్‌లో మన షేర్లను పెడతాము. మనం మన ద్రవ్యాన్ని మన అకౌంట్ నుంచి మరొకరి అకౌంట్‌కి బదిలీ చేయడంలో బ్యాంకు ఏవిధముగా సహాయం చేస్తుందో అదే విధంగా డిపాజిటరీ మన షేర్లను మరికారికి బదిలీ చేయడంలో సహాయం చేస్తుంది. బ్యాంకు తన శాఖల ద్వారా కస్టమర్లకు సేవలను అందించినట్లే, డిపాజిటరీ తన సేవలను డి.పి. (డిపాజిటరీ పార్టిసిపంట్)లని పిలువబడే ఏజెంట్ల నెట్‌వర్క్ ద్వారా అందజేస్తుంది. దీనితో బాటు డిపాజిటరీ కాపిటల్ మార్కెట్లో వివిధ స్టాక్ హోల్డర్లకు ఎన్నో ఇతర సేవలను అందిస్తుంది.

## డిపాజిటరీ అకౌంట్ అంటే ఏమిటి?

డిపాజిటరీ అకౌంట్ బాంక్ అకౌంట్ వంటిది. దీనిని డిపాజిటరీలో పెడతారు. ద్రవ్యం పొదుపు చేయడానికి, లావాదేవీలు నడపడానికీ బ్యాంకు అకౌంట్‌ను ఉపయోగిస్తారు. సెక్యూరిటీలను పెట్టడానికి, లావాదేవీలను నడపడానికి డిపాజిటరీ అకౌంట్‌ను ఉపయోగిస్తారు. డిపాజిటరీ అకౌంట్‌ను డిమాట్ అకౌంట్ అంటారు.

## డిపాజిటరీ భాగస్వామి అంటే ఎవరు?

డిపాజిటరీ తన ఏజెంట్లయిన డిపాజిటరీ భాగస్వాముల (డి.పి.లు) ద్వారా పెట్టుబడిదారులకు తన సేవలను అందిస్తుంది. ఈ ఏజెంట్లను వారు SEBIలో నమోదు చేసుకొన్న తరువాత NSDL నియమిస్తుంది. పెట్టుబడిదారు డిపాజిటరీ అందించే సేవలను పొందాలంటే ఎవరైనా డి.పి. వద్ద డిమాట్ అకౌంట్‌ను తెరవాలి. బాంకు సేవలను ఉపయోగించుకోవడానికి బాంకు శాఖలలో ఏదైనా సేవింగ్స్ అకౌంట్ తెరవడం లాంటిదే ఇది. డి.పి.ల జాబితాను https://nsdl.co.in/dpsch.php. లో చూడవచ్చు.

## డిమాట్ అకౌంట్ ఉండటం వల్ల లాభాలేవి?

డిమాంట్ అకౌంట్ ఉండటం వల్ల ఈ లాభాలుంటాయి

(ఎ) సెక్యూరిటీల తక్షణ బదిలీ

(బి) సెక్యూరిటీల బదిలీపై స్టాంపు డ్యూటీ లేకపోవడం.[1]

(సి) సరైన సమయానికి అందకపోవడం, దొంగ సెక్యూరిటీల వంటి భౌతిక ప్రమాణ పత్రాలతో ముడిపడి ఉన్న నష్ట భయాల తొలగింపు.

(డి) సెక్యూరిటీల బదిలీతో ముడిపడి ఉన్న కాగితాల పని తగ్గడం.

(ఇ) ఒప్పందపు ఖర్చులో తగ్గుదల.

(ఎఫ్) బాంకు అకౌంట్ వివరాలు / చిరునామా మార్పు వంటి అంశాలలో మార్పులు సులువుగా అందరికీ అందుబాటులోకి రావడం. డిమాట్ అకౌంట్‌లో అధునాతన ఆయా కంపెనీలన్నిటికి ప్రసారమవుతుంది. కనుక ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు.

---

[1] ఫైనాన్స్ బిల్లు ( 2019–20) లో ప్రవేశపెట్టదలచిన మార్పులకు అనుగుణంగా.

(జి) కంపెనీలతో ఉత్తర ప్రత్యుత్తరాలతో సంబంధం లేకుండా డి.పి. మొత్తం ప్రక్రియను చేస్తాడు కనుక సెక్యూరిటీ బదలాయింపు సులవవుతుంది.

(ఎఫ్) ఫోలియోలు / అకౌంటుల ఏకీకరణకు అనువైన పద్ధతి.

(ఐ) ఈక్విటీ, డిబెంచర్లు, బాండులు, ప్రభుత్వ సెక్యూరిటీలు, సార్వభౌమ బంగారు బాండులు, మ్యూచువల్ ఫండుల వంటి వివిధ రకాల సెక్యూరిటీలను ఒకే అకౌంటులో కలిగి ఉండటం.

(జె) విడిపోవడం / ఏకీకరణ / విలీనమవడం వల్ల ఏర్పడే ఆటోమెటిక్ క్రెడిట్ (షేర్లు, మ్యూచువల్ ఫండ్‌లు మొదలైనవి) డిమాట్ అకౌంట్‌లోకి జరగడం.

## NSDL అందించే సేవలు

ఒక డిపాజిటరీగా పెట్టుబడిదారులకు, ఇష్యూ చేసే కంపెనీలకు, స్టాక్‌బ్రోకర్లకు, క్లియరింగ్ కార్పొరేషన్‌లకు NSDL వివిధ సేవలను అందిస్తుంది. ఈ సేవలను పొందడానికి పెట్టుబడిదారులు ఏదైనా డిపాజిటరీ భాగస్వామిని సంప్రదించాలి.

### డిమాట్ అకౌంట్ తెరవడం

#### 1) NSDL డిమాట్ అకౌంట్‌ను తెరవడం ఎలా?

డిమాంట్ అకౌంట్‌ను తెరవడం చాలా సులువు. మీరు NSDL డి.పి.ని కలిస్తే కావలసిన అన్ని అంశాలను పూర్తి చేయడంలో సహాయపడతారు. మీరు ఒక ఫారంను నింపాలి. దీనితో పాటు పాన్ కార్డు, చిరునామా రుజువును జతచేర్చాలి. మీ బాంకు అకౌంట్ వివరాలు కూడా ఇవ్వాలి. మీ డిమాంట్‌ను తెరచిన వెంటనే మీ డి.పి. మీకు మీ డి.పి. ఐ.డి., క్లయింట్ ఐడి, మీ క్లయింట్ మాస్టర్ నివేదిక ప్రతి (దీనిలో మీ డిమాట్ అకౌంట్‌కు సంబంధించిన వివరాలు ఉంటాయి) టారిఫ్ షీటు, "లబ్ధిపొందే స్వంతదారు మరియు డిపాజిటరీ భాగస్వామి యొక్క హక్కులు, బాధ్యతలు" ఇస్తారు. డి.పి. ఐడి 8 అంశాలు గల పొడవైన కోడ్ (ఉదాహరణకు IN3XXXXX). దీనిని NSDL అందరు డి.పి.లకు వారిని గుర్తించడం కోసం ఇస్తుంది. క్లయింట్ ఐడిలో కూడా క్లంయింట్‌లను గుర్తించడానికి 8 అంశాలు ఉంటాయి. డి.పి. ఐడి మరియు క్లయింట్ ఐడిల కలయిక NSDL వ్యవస్థలో మీకే ప్రత్యేకమైన అకౌంట్ నంబరును తయారు చేస్తుంది.

డిపాజిటరీ వ్యవస్థలో మీ వివరాలన్నీ సక్రమంగా నమోదు అయ్యాయా? లేదా? అనే విషయాన్ని మీ క్లయింట్ మాస్టర్ నివేదికను పరీక్షించి ధృవపరచుకోవాలి.

మీరు షేర్ల వ్యాపారం (అంటే అమ్మడం లేదా కొనడం) చేయాలంటే SEBIలో నమోదయిన స్టాక్ బ్రోకర్ వద్ద ట్రేడింగ్ / బ్రోకింగ్ అకౌంట్‌ను తెరవాల్సి ఉంటుంది. పెట్టుబడిదారుల లబ్ధికోసం 3-ఇన్-1 అమరికలనిచ్చే డి.పి.లు ఎన్నో ఉన్నాయి. (3-ఇన్-1లో డిమాట్ అకౌంట్, ట్రేడింగ్ అకౌంట్, బాంకు అకౌంట్ మూడూ ఉంటాయి)

## 2. డి.పి.ని ఏ విధంగా ఎంచుకోవాలి?

డిమాట్ అకౌంట్‌ను తెరవడానికి సేవింగ్స్ అకౌంట్‌ను తెరవడానికి బాంకును ఎంపిక చేసుకున్నట్లే డి.పి.ని ఎంపిక చేసుకోవచ్చు. డి.పి. ఎంపికలో ప్రధాన కారణాలలో ఇవి కొన్ని:

(ఎ) వెసులుబాటు – మీ ఆఫీసు / ఇంటికి దగ్గరగా ఉండటం, పనివేళలు.

(బి) సౌకర్యం – డి.పి. యొక్క ఖ్యాతి, ఆ సంస్థతో ఇంతకు ముందు గల సాన్నిహిత్యం, మీకు కావలసిన ప్రత్యేక సేవలను డి.పి. ఇవ్వగలదా?

(సి) ఖర్చు/సేవా స్థాయి – డి.పి.కి చెల్లించాల్సిన సేవా ఛార్జీలు, సేవా ప్రమాణాలు, డి.పి. స్థానాలు, వాటి తులనాత్మక ఛార్జీల నిర్మితిని తెలుసుకోవడానికి https://nsdl.co.in/joining/joincharges.php. ని దర్శించండి.

## 3) అందరు డి.పి.లు ఒకటేనా?

డి.పి.లుగా కావడానికి కొన్ని మౌలిక అర్హతా NSDL ప్రమాణాలను పేర్కొన్నది. SEBI నిబంధనలను పోలినట్లుగా, కొన్ని అంశాలలో మరింత ఎక్కువగా ఈ ప్రమాణాలున్నాయి. NSDL చేత నియమించబడటం వరకు SEBI సర్టిఫికేట్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఇచ్చిన తరువాత NSDL చేత నియమించబడటం వరకు అన్ని డి.పి.లు సమానమే.

అయితే అందిస్తున్న సేవల రకాలు, సేవా ప్రమాణాలు, సేవల ఛార్జీల విషయంలో డి.పి. మధ్య తేడాలుంటాయి.

## 4) డిమాట్ అకౌంట్ తెరవాలంటే నేనేం చేయాలి?

ఒక డి.పి. వద్ద అకౌంట్ తెరవడానికి మీరు నిర్ణయించుకున్న తరువాత ఆ డి.పి.ని కలిసి అకౌంట్ ఓపెనింగ్ ఫారంను నింపాలి. దీనికి మీ ఫోటోను కింద పేర్కొకన్న డాక్యుమెంట్‌ల సెల్ఫ్-అటెస్టెడ్ కాపీని జతపరచాలి.


(ఎ) పాన్ కార్డు (సిక్కిం వాసులకు పాన్ కార్డు ఉండదు. ఇంకేదైనా ఐడెంటిటీ కార్డు) రుజువు ఇవ్వాలి.

(బి) చిరునామా రుజువు (పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, వోటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, NREGA ఉపాధి కార్డులలో ఏదో ఒకటి)

(సి) కాన్సిల్ చేసిన చెక్కు లేదా పాస్ బుక్ లేదా మీ పేరు, అకౌంట్ నంబరు, IFSC మరియు MICR కోడ్ గల బాంకు స్టేట్‌మెంట్ కాపీ.

వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ డాక్యుమెంట్లను డి.పి. వద్దకు తీసుకొని వెళ్లడం మరిచిపోకండి. మీరు వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ డాక్యుమెంట్లను ఇవ్వలేకపోతే, పబ్లిక్ నోటరీ వంటి ఆథరైజ్‌డ్ అధికారి అటెస్ట్ చేసిన ఫోటో కాపీలను ఇవ్వవచ్చు. పైన పేర్కొన్న డాక్యుమెంట్‌లే కాక మీ డి.పి. ఏవైనా అదనపు ఐడెంటిటీ / చిరునామా రుజువులను అడుగవచ్చు. అకౌంట్ తెరిచే ప్రక్రియను పటం సంఖ్యలో చూపడమైంది.

**డిమాట్ అకౌంట్ ప్రారంభించే ప్రక్రియ**




**పటం 3**

## 5. ఇన్-పర్సన్ వెరిఫికేషన్ అంటే ఏమిటి?

SEBI మార్గదర్శకాల ప్రకారం అకౌంట్‌ను తెరిచేటప్పుడు అప్లికెంట్ యొక్క ఐడెంటిటీని రుజువు చేసి తీరాలి. అకౌంట్ ఓపెనింగ్ ఫారంకు జతపరచిన ఫోటోను, పాన్ కార్డుపై గల ఫోటోతో పోల్చి చూడటం ద్వారా డి.పి. యొక్క ఉద్యోగులు వెరిఫై చేస్తారు. జాయింట్ అకౌంటు హోల్డర్ల విషయంలో 'ఇన్-పర్సన్ వెరిఫికేషన్' అందరు అకౌంటు హోల్డర్లకు చేయాలి.

### 6) ఒకటి కన్నా ఎక్కువ డిమాట్ అకౌంట్‌లను తెరవవచ్చా?

తప్పకుండా చేయవచ్చు. మీ అవసరాలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా ఒకే డి.పి. వద్ద గాని, వివిధ డి.పి.ల వద్ద గాని ఒకటికన్నా ఎక్కువ అకౌంట్‌లను తెరవవచ్చు. అయితే మీరు తెరిచిన అకౌంట్లన్నిటికీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

### 7) నా డిమాట్ అకౌంట్‌లో సెక్యూరిటీల కనీస బ్యాలెన్స్ పెట్టవలసి ఉంటుందా?

లేదు. కనీస బ్యాలెన్స్‌ని డిపాజిట్‌లో నిర్దేశించలేదు. మీ డిమాట్ అకౌంట్‌లో జీరో బ్యాలెన్స్ కూడా ఉండవచ్చు.

### 8) అకౌంట్ తెరిచేటప్పుడు నా బాంకు అకౌంట్ వివరాలను ఎందుకు ఇవ్వాలి?

డిమాట్ అకౌంట్ తెరిచేటప్పుడు బాంకు అకౌంట్ వివరాలు ఇవ్వడం తప్పనిసరి. మీ బాంకు అకౌంట్‌లో నేరుగా మీకు రావలసిన సొమ్మును (డివిడెండ్, వడ్డీ లేదా మెచ్యూరిటీ చెల్లింపు లేదా రిడెంప్షన్ మొత్తం వంటివి) ఇష్యూయర్ కంపెనీలు / ఆర్.టి.ఎ.లు చెల్లించడానికి వీలుగా ఈ వివరాలను వారికి తెలియజేస్తారు. అందుకనే అకౌంట్ ఓపెనింగ్ ఫారంలో పనిచేస్తున్న బాంకు అకౌంట్ వివరాలను ఇవ్వండి. ఒకవేళ వీటిలో ఏవైనా మార్పులున్నట్లయితే, మీ డి.పికి తెలియజేయాలని గుర్తుంచుకోండి.

### 9) 'క్రెడిట్‌లను ఆటోమెటిక్‌గా పొందడానికి స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్' అని అకౌంట్ ఓపెనింగ్ ఫారంలో ఉంది. దీని అర్థమేమిటి?

డిమాట్ అకౌంట్‌లో అకౌంట్‌దారులు అధికారమిస్తేనే డెబిట్ లేదా క్రెడిట్ లావాదేవీలను అనుమతిస్తారు. డిమాట్ అకౌంట్‌లో ప్రతి డెబిటా బదిలీకి డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ (DIS ) అవసరం. అదే విధంగా ప్రతి క్రెడిట్ బదిలీకి 'రిసీట్

ఇన్‌స్ట్రక్షన్స్ స్లిప్' అవసరం. మీ డి.పి.కి ఒకేసారి స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వడం ద్వారా మీ అకౌంట్‌లోకి క్రెడిట్ అవకాశమున్నప్పుడు మీ డి.పి.కి రిసీట్ ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వనవసరం లేదు.

## 10) బాంకు అకౌంట్ లాగా 'ఐదర్ ఆర్ సర్వైవర్' (either or survivor) ఆధారంగా జాయింట్ అకౌంట్‌ను ఉపయోగించవచ్చా?

ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం బాంకు అకౌంట్‌లాగా 'ఐదర్ ఆర్ సర్వైవర్' ఆధారంగా డిమాట్ అకౌంట్‌ను ఉపయోగించలేరు. అందుకనే జాయింట్ డిమాట్ అకౌంట్ కోసం ఇచ్చే ప్రతి ఇన్‌స్ట్రక్షన్‌పై అందరు జాయింట్ అకౌంట్ హోల్డర్లు సంతకం చేయాలి.

## 11) నా సెక్యూరిటీలన్నింటినీ మరొక డి.పి.లో ఉన్న అకౌంట్‌కు బదిలీ చేసి ఒక డి.పి.లో ఉన్న నా డిమాట్ అకౌంట్‌ను మూసివేయవచ్చా?

అవును. ఒకరు లేదా అంతకంటే ఎక్కువమంది డి.పి.లతో మీరు బహుళ డిమాట్ అకౌంట్లు ఉన్నట్లయితే, మీరు వాటిని కొనసాగించుకోదలచకపోతే, మీ డి.పి.కి నిర్ణీత ఫారంలో, అకౌంట్ క్లోజర్ ఫారంను సమర్పించవచ్చు. ఈ ఫారంలో మీ డి.పి. ఐడి, డి.పి. పేరు, మీ బ్యాలెన్స్‌ను బదిలీ చేయాలని అనుకొంటున్న అకౌంట్ యొక్క క్లయింట్ ఐడిని పేర్కొనాలి. మీరిచ్చిన సూచనల ప్రకారం మీ సెక్యూరిటీలను మీ డి.పి. బదిలీ చేసి మీ డిమాట్ అకౌంట్‌ను మూసివేస్తారు. అకౌంట్‌లో బ్యాలెన్స్ ఉన్నట్లయితే డిమాట్ అకౌంట్‌ను మూసివేయలేమన్న విషయాన్ని అర్థం చేసుకోండి.

## 12) NSDL డిమాట్ అకౌంట్‌లో నేనేమి చేయవచ్చు?

NSDL డిమాట్ అకౌంట్ వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. మీ డిమాట్ అకౌంట్‌లో

మీరు చేయదగిన కొన్ని ప్రయోజనాలు ఇవి –

(ఎ) మీరు IPOలు, NFOల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీ అప్లికేషన్ ఫారంలో మీ డి.పి. ఐడిని, క్లయింట్ ఐడిని సరిగా పేర్కొనడం మరిచిపోకండి. ఒకే డిమాట్ అకౌంట్‌ను షేర్లను, ఇతర రకాల సెక్యూరిటీలను కొనడానికి, కొనసాగించడానికి ఉపయోగించవచ్చు.

(బి) మీ డిమాట్ అకౌంట్‌లోకి ఆటోమెటిక్‌గా కార్పొరేట్ లాభాలు (బోనస్, రైట్స్ ఇష్యూ మొదలైనవి) చేరతాయి. మీ కంపెనీ ప్రకటించిన డివిడెండు వడ్డీ, బాండులలో పెట్టిన పెట్టుబడిపై చెల్లించే మెచ్యూరిటీ మొత్తం వంటి ద్రవ్యపరమైన లాభాలు కూడా మీ డిమాట్ అకౌంట్‌లో జతచేర్చబడిన బాంకు అకౌంట్‌లో జమ అవుతాయి. మీ డిమాట్ అకౌంట్‌లో బాంకు వివరాలు సరిగా ఉండేలా చూసుకోండి.

(సి) వివిధ బాంకులు ఇచ్చే "షేర్లకు బదులుగా రుణం" పాలకీని పొందడానికి మీ డిమాట్ అకౌంట్‌ను ఉపయోగించవచ్చు. మీ పెట్టుబడికి భంగం కలుగకుండా మీ విత్తపరమైన అవసరాలను ఈ పాలసీ ద్వారా తీర్చుకోవచ్చు.

(డి) మీ డి.పి. ద్వారా పేపరు రూపంలో గల షేర్లు, బాండులు, డిబెంచర్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు, సార్వభౌమ బంగారు బాండుల వంటి మీ పెట్టుబడులను డిమాట్ రూపంలోకి మార్చవచ్చు.

(ఇ) ఇదే డిమాట్ అకౌంట్‌లో మీ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను పెట్టవచ్చు. మ్యూచువల్ ఫండ్ యూనిట్లను డిమాట్ అకౌంట్‌లో పెట్టడం వల్ల మీ పని సులువవుతుంది. NSDL, CAS ద్వారా మీ పోర్ట్‌ఫోలియోను ఒకే స్థలం నుంచి పర్యవేక్షించడానికి వీలవుతుంది. మీకు అవసరమైనప్పుడు, మీ వ్యక్తిగత సమాచారంలో ఏదైనా మార్పు ఏర్పడినప్పుడు మీరు వేర్వేరు మ్యూచువల్ ఫండ్ కార్యాలయాలతో సంప్రదించాల్సిన అవసరం ఉండదు. ఉదాహరణకు

మీ అడ్రసు లేదా బాంకు వివరాలు లేదా నామినీ వివరాలలో మార్పును తెలియజేయడం సులువవుతుంది. అప్లికేషన్ ఫారంలో మీ డి.పి. ఐడిని, క్లయింట్ ఐడిని పేర్కొనడం ద్వారా మ్యూచువల్ ఫండ్ యూనిట్లను డిమాట్ రూపంలో కొనవచ్చు. మీ డిమాట్ అకౌంట్ ద్వారా SIP రూపంలో మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. మీ మ్యూచువల్ ఫండ్ యూనిట్లను తిరిగి కొనడానికి, రిడెంప్షన్‌కు మీ డి.పి.కి ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వవచ్చు. NSDL లేదా SPEED -e యొక్క సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చు.

(ఎఫ్) మీ డిమాట్ అకౌంట్ ద్వారా మీ షేర్లను కంపెనీకి అప్పజెప్పి 'బై బాక్' ఆఫర్‌లో పాలుపంచుకోవచ్చు.

(జి) మీ డిమాట్ అకౌంట్‌లో ఉపయోగం లేకుండా ఉన్న సెక్యూరిటీలను లెండింగ్ మరియు బారోయింగ్ స్కీము ద్వారా లెండింగ్ చేసి మార్కెట్ రిటర్న్‌లను పొందవచ్చు.

## డిమాట్ అకౌంట్ యొక్క మౌలిక సేవలు (BSDA)

### 1) బేసిక్ సర్వీసెస్ డిమాట్ అకౌంట్ అంటే ఏమిటి?

BSDA సాధారణ డిమాట్ అకౌంట్ వంటిదే. అయితే దీనికి వార్షిక మెయిన్‌టెన్స్ ఛార్జీలు తక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు.

### 2) BSDA వల్ల లాభాన్ని పొందాలంటే ఏయే పరిస్థితులుండాలి?

ఈ కింది పరిస్థితులలో వ్యక్తులు BSDA వల్ల లాభాన్ని పొందవచ్చు.

(ఎ) ఒకే హోల్డరుగా లేదా మొదటి హోల్డరుగా ఒకే డిమాట్ అకౌంట్ గల వ్యక్తులు.

(బి) ఇంకేదైనా డిమాట్ అకౌంట్‌కు రెండవ లేదా మూడవ హోల్డర్లుగాగల వ్యక్తులు.

(సి) ఏ సమయంలోనైనా డిమాట్ అకౌంట్‌లో గల సెక్యూరిటీల విలువ 2,00,000 కంటే ఎక్కువ కాకపోవడం.

(డి) BSDA అందించే సౌకర్యాలను పొందడానికి మీ మొబైల్ నంబరును ఇవ్వాలి. SMS జాగ్రత్తగా పొందాలి.

### 3) BSDA కు గల వార్షిక మెయిన్‌టెన్స్ ఛార్జీలు (AMC) ఏవి?

SEBI నిర్ధారించిన ప్రకారం BSDAకు వార్షిక మెయిన్‌టెనెన్స్ ఛార్జీల వివరాలు ఇవి:

(ఎ) రూ. 50,000 విలువ గల హోల్డింగ్ వరకు AMC ఉండదు.

(బి) హోల్డింగ్ విలువ 50,000 కన్నా ఎక్కువ – 2,00,000 కంటే తక్కువ అయితే సంవత్సరానికి 100 కన్నా ఎక్కువ కాకుండా ఉంటుంది.

(సి) హోల్డింగ్ విలవ 2,00,000 కన్నా ఎక్కువయితే మామూలు రేట్ల ప్రకారం AMC ఉంటుంది.

ప్రతిరోజూ ముగింపు ధర లేదా సెక్యూరిటీలు / మ్యూచువల్ ఫండ్ యూనిట్ల NAV ని ఆధారంగా చేసుకొని మీ డి.పి. ఈ ప్రయోజనం కోసం హోలింగ్ విలువను నిర్ణయిస్తారు. ఏ రోజైనా BSDAలో హోల్డింగ్ విలువ 2,00,00 కంటే ఎక్కువయితే ఆ రోజు నుంచీ BSDA కాని రెగ్యులర్ అకౌంట్‌కు వర్తించే ఛార్జీలను డి.పి. నిర్ణయిస్తుంది.

# సెక్యూరిటీల డిమెటీరియలైజేషన్

## 1) డిమెటీరియలైజేషన్ అంటే ఏమిటి?


డి.పి. వద్ద గల పెట్టుబడిదారు యొక్క డిమాట్ అకౌంట్‌లోకి భౌతికంగా ఉన్న సెక్యూరిటీల ప్రమాణ పత్రాలను ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న సెక్యూరిటీలుగా మార్చే ప్రక్రియే డిమెటీరియలైజేషన్.

డిమెటీరియలైజేషన్‌లో హోల్డింగ్‌లో మార్పు వస్తుంది. కాని స్వామ్యంలో ఏ విధమైన మార్పు ఉండదు.

## 2) నా సెక్యూరిటీ సర్టిఫికెట్లను నేను ఏవిధంగా డిమెటీరియలైజ్ చేసుకోవచ్చు?

మీ సర్టిఫికెట్లను డిమెటీరియలైజ్ చేయడానికి, మీరు డిమాట్ అకౌంట్‌ను తెరవవలసి ఉంటుంది. మీ సెక్యూరిటీ సర్టిఫికెట్లలతో బాటుగా నిర్దేశిత ఫారంలో 'డిమెటీరియ లైజేషన్ రిక్వెస్ట్ ఫారం'ను నింపి మీ డి.పి.కి సబ్మిట్ చేయాలి. డిమాట్ రిక్వెస్ట్‌ను మీ డి.పి. సంబంధిత ఇష్యూ చేసిన కంపెనీకి లేదా దాని రిజిస్ట్రార్‌ను మరియు బదిలీ ఏజెంట్‌కు పంపిస్తారు. సంబంధిత ఇష్యూ చేసిన కంపెనీకి లేదా దాని రిజిస్ట్రార్‌ను మరియు బదిలీ ఏజెంట్‌కు ఆ అభ్యర&థనను అనుమతించిన తరువాత సంబంధిత పెట్టుబడిదారు డిమాట్ అకౌంట్‌లోకి ఎలక్ట్రానిక్ సెక్యూరిటీలు జమ అవుతాయి. డిమెటీరియలైజెషన్ ప్రక్రియను పటం-4లో చూడవచ్చు.

## డీమెటీరియలైజేషన్ ప్రక్రియ




**పటం 4**

### 3) ఏ షేర్ సర్టిఫికెట్ నైనా నేను డి మెటీరియలైజ్ చేయవచ్చా?

వీలు కాదు. అన్ని షేర్ సర్టిఫికెట్లను డి మెటీరియలైజ్ చేయలేము. డిమెటీరియలైజేషన్ ఈ షరతులకు లోబడి ఉంటుంది.

a) ఇష్యూచేసే కంపెనీ/ దాని ఆర్.టి.ఎ. రికార్డులలో మీ పేరుతో రిజిస్టర్ఐన షేర్ సర్టిఫికెట్లను మాటమే డీమెటీరియలైజ్ చేయగలరు.

b) ఇష్యూచేసే కంపెనీ NSDLలో చేరి ఉండాలి. ఆ షేర్లకు ISIN తీసుకొని ఉండాలి.

c) షేర్లపై ఏవిధమైన లెయిన్ కానీ, ఛార్జ్ కానీ, రుణ బాధ్యతా కానీ ఉండకూడదు.

జాబితాలో పేర్కొన్న చలన శీల కంపెనీల లో చాలా కంపెనీలు NSDLలో ఇప్పటికే చేరినాయి., వారి షేర్లు, ఇతర రకాల సెక్యూరిటీలు డీమ్యాట్‌లో లభిస్తున్నాయి. మిగతా కంపెనీల్లో చాలా భాగం NSDL లోచేరే ప్రక్రియలో ఉన్నాయి. మీ షేర్లు డిమాట్‌లో లభ్యమవుతాయా, లేదా అనే విషయాన్నీ http://nsdl.co.in/master_search.php. దర్శించడం ద్వారా తెలుసుకోవచ్చు.

### 4) డీమెటీరియలైజేషన్ కోసం డి.పి.కి నా సర్టిఫికెట్లు సమర్పించ దానికంటే ముందు నేను ఏ జాగ్రత్తలు తీసుకోవాలి.

ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి

a) మీరు షేర్లకు రిజిస్టర్ అయిన స్వంత దారా లేదా సరిచూసుకోండి

b) మీరు డి మాట్ అభ్యర్థన పెట్టె అకౌంట్, మీ డీమాట్ అకౌంట్‌లో సెక్యూరిటీల స్వామ్యం ఒకే రకం గా ఉండాలి. [ఒకవేళ వేరుగా ఉంటె 13వ ప్రశ్నకు ఇచ్చిన సమాధానం చూడండి.]

c) మీరు డీమెటీరియలైజ్ చేయాలనుకొన్న సెక్యూరిటీలు డిమాట్ కోసం NSDL అందుబాటులో ఉన్నాయా, లేదా అనే విషయాన్ని సరిచూసుకోండి.

d) మీకు షేర్లు ఉన్న కంపెనీకి ఆర్.టి.ఏ సేవలను ఆపివేసిందేమో చూసుకోండి. ఈ వివరాలను%http://nsdl.co.in/list-comp.php.ని దర్శించడం ద్వారా తెలుసుకోవచ్చు.

e) పైన పేర్కొన్న అంశాలన్నీ సరి చూసుకొన్న తరవాత మీరు డీమెటీరియలైజ్ చేయదలచుకొన్న షేర్ సర్టిఫికెట్ల పై 'సరెండర్డ్ ఫర్ డీమెటీరియలైజేషన్' అని వ్రాయండి. ఈ అవసరం కోసం మీ డి.పి. రబ్బరు స్టాంప్‌ను అందజేస్తాడు.

మీ సర్టిఫికెట్లపై పైన చెప్పిన విధంగా రాసి వాటిని మీ DRF తో సహా డి.పి. కి ప్రాసెసింగ్ కోసం సమర్పించాలి.

## 5) డీమెటీరియలైజేషన్ ప్రాసెస్ ఎన్నాళ్ళు పడుతుంది?

SEBI మార్గదర్శకాల ప్రకారం, డిమాట్ అభ్యర్తనను డి.పి. ఏడు రోజులలోపు ప్రాసెస్ చేయాలి. అంతేకాక, ఇష్యూ చేసిన కంపెనీ/ దాని ఆర్.టి.ఏ. తమకు సమర్పించిన డి మాట్ అభ్యర్ధనను ప్రాసెస్ చేయడానికి పదిహేను రోజుల వరకు తీసుకోవచ్చు.[2] డి.పి. నుండి ఇష్యూ చేసిన కంపెనీ/ఆర్.టి.ఏ లకు డాక్యూమెంట్ల బదిలీ చేయడం దృష్ట్యా డీమెటీరియలైజేషన్ ప్రక్రియ సాధారణంగా 30 రోజుల్లు పడుతుంది.

## 6) నాకు వ్యక్తిగతంగా ఉన్న సెక్యూరిటీలు, నేను, నా భార్య కలిసి జాయింట్‌గా స్వంతదారులుగా ఉన్న సెక్యూరిటీలను డీమెటీరియలైజ్ చేయడానికి సింగల్ అకౌంట్ తెరవవచ్చా?

వీలు లేదు. భౌతిక రూపంలో సెక్యూరిటీల స్వామ్యం ఏ విధంగా ఉంటుందో డిమాట్ అకౌంట్‌లో కూడా అదే విధంగా ఉండాలి. ఉదాహరణకు, ఒక షేర్ సర్టిఫికేటులో మీ పేరు, మరొక షేర్ సర్టిఫికేటులో మీతో బాటు మీ భార్య పేరు ఉన్నట్లయితే మీరు రెండు డి మాట్ అకౌంట్లు [ఒకటి మీ పేరుతొ, మరొకటి మీరు, మీ భార్య కలిసి జాయింట్‌గా] తెరవవలసి ఉంటుంది.

## 7) నేను అమ్ముదలచుకొని సెక్యూరిటీలను డీమెటీరియలైజ్ చేయాలా?

డిపాజిటరీల చట్టం 1996 ప్రకారం పెట్టుబడిదారులు తమ సెక్యూరిటీలను భౌతిక రూపంలో గాని లేదా డిమాట్ రూపంలో కాని పెట్టుకోవచ్చు. మీరు మీ సెక్యూరిటీలను అమ్ముదలచుకోకపోతే వాటిని డీమెటీరియలైజ్ చేయవచ్చు. అయితే సెక్యూరిటీలను డిమాట్ రూపంలో పెట్టడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి కాబట్టి

---

[2] డిమాట్ అభ్యర&ధనను ప్రాసెస్ చేయడానికి ఆర్.టి.ఏలకు జూన్ 30, 2019 వరకు 30 రోజుల సమయాన్ని SEBI ఇచ్చింది.

దీనిని సిఫారసు చేస్తారు. అంతేకాక భౌతిక రూపంలో ఉంటే జాబితాలో ఉన్న కంపెనీలకు సంబంధించిన సెక్యూరిటీలు మరియు జాబితాలో లేని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల సెక్యూరిటీల బదిలీపై ప్రస్తుతం నిషేధాలు ఉన్నాయి. ఇక ముందుకు నిషేధాలు ఉండే అవకాశం ఉంది. అందుకే సెక్యూరిటీలను డీమెటీరియలైజ్ చేయడం మంచిది.

## 8) లాక్ఇన్‌లో ఉన్న టాక్స్‌ఫ్రీ బాండ్‌లుగా పెట్టిన నా పెట్టుబడిని డీమెటీరియలైజ్ చేయవచ్చా?

అవును. మీ టాక్స్ ఫ్రీ బాండులను అవి లాక్ఇన్‌లో ఉన్నా కూడా మీరు డీమెటీరియలైజ్ చేయవచ్చు. డిమాట్ షేర్లకు వర్తించే ప్రక్రియే దీనికి కూడా వర్తిస్తుంది. మీరు సరిగ్గా నింపి సంతకం చేసిన BRF బాండు సర్టిఫికెట్లతో పాటు మీ డి.పి.కి సమర్పించాలి. మీ అభ్యర్థనను సంబంధిత ఇష్యూ చేసిన వారికి లేదా దాని ఆర్.టి.ఏ.కు పంపిస్తారు. అనుమతి పొందిన తరువాత మీ డిమాట్ అకౌంటులో జమ అవుతాయి.

## 9) ప్రభుత్వ సెక్యూరిటీలను నేరుగా డిమాట్ రూపంలో కొనవచ్చా?

అవును. ప్రస్తుతం చిల్లర పెట్టుబడిదారులు బాండులు, ట్రెజరీ బిల్లుల (T Bills) వంటి ప్రభుత్వ సెక్యూరిటీల మార్కెట్ సులువుగా అందుబాటులో ఉంది. నిజానికి RBI కొత్తగా వచ్చిన ఇష్యూలలో కొన్నింటిని చిల్లర పెట్టుబడిదారుల కోసం కేటాయిస్తుంది. మీరు కొత్త సెక్యూరిటీల వేలంలో పాల్గొనడం ద్వారా G-Sec లో పెట్టుబడి పెట్టవచ్చు. లేదా గౌణ మార్కెట్‌లో ఇంతకు ముందే ఇష్యూ అయిన సెక్యూరిటీలను కొనడం ద్వారా ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ రెండింటి కోసం మీరు ఏదైనా అధికృత బాంకును గాని, ప్రాథమిక డీలర్‌ను కాని లేదా స్టాక్ బ్రోకర్‌ను గాని మీ డిమాట్ అకౌంట్ వివరాలను (డి.పి. ఐడి మరియు క్లయింట్ ఐడిలను) పేర్కొంటూ సంప్రదించాలి.

## 10) డిమాట్ రూపంలో సావరీన్ గోల్డ్ బాండులను (SGB) నేను ఏ విధంగా కొనవచ్చు?

బంగారాన్ని భౌతిక రూపంలో పెట్టుకోవడానికి ఒక అత్యుత్తమమైన ప్రత్యామ్నాయం SGB. SGBని డిమాట్ రూపంలో పెట్టడమనేది మరింత సులభదాయకం మంచిది కూడా. సావరీన్ గోల్డ్ బాండులను డిమాట్ రూపంలో కొనే ప్రక్రియ చాలా సులువు. మీరు చేయాల్సిందల్లా మీ సబ్‌స్క్రిప్షన్ ఫారంలో మీ డి.పి. ఐడి, మరియు క్లయింట్ ఐ.డి.లను పేర్కొడనం మాత్రమే. కొన్ని బ్యాంకుల ఆన్‌లైన్ అప్లికేషన్ సౌలభ్యాన్ని కూడా కలగజేస్తున్నాయి. (పెట్టుబడిదారు ఆన్‌లైన్‌లో అప్లికేషన్ సమర్పిస్తే ఎలక్ట్రానిక్ రూపంలో ధరలు చెల్లిస్తే ధరలో కొంత తగ్గింపు కూడా ప్రస్తుతం అందుబాటులో ఉంది.) RBI కేటాయింపు తరువాత మీరు కోరిన సంఖ్యలో బాండులు మీ డిమాట్ అకౌంట్‌లో జమ అవుతాయి.

## 11. నేను నా సావరీన్ గోల్డు బాండులలో (SGB) పేపరు రూపంలో (సర్టిఫికెట్ ఆఫ్ హెూల్డింగ్ ఫారం) పెట్టిన పెట్టుబడిని డిమాట్ రూపంలోకి మార్చుకోవచ్చా?

అవును. మీరు అలా చేయవచ్చు. దీని కోసం మీరు ఏ బ్యాంకు / ఏజేంట్ నుండి SGBలను కొన్నారో వారిని సంప్రదించాలి. సర్టిఫికెట్ ఆఫ్ హెూల్డింగ్ రూపంలో ఉన్న SGBలను డిమాట్ రూపంలోకి మార్చడానికి వారు సహాయపడతారు.

## 12. నేను SGBL రూపంలో ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టిన పెట్టుబడిని NSDL డి.పి. తో పెట్టుకున్న డిమాట్ అకౌంట్‌లోకి మార్చుకోవచ్చా?

అవును. మీరు సరిగ్గా నింపిన, సంతకం చేసిన అభ్యర్థనను నిర్దేశిత రూపంలో (డీమెటీరియలైజేషన్ రిక్వెస్ట్ ఫారం – ప్రభుత్వ సెక్యూరిటీలుగా పిలువబడే ఫారం) మీ "బదిలీ ఫారం"తో సహా మీ డి.పి.కి సమర్పించాలి. మీ అభ్యర్థనను మీ డి.పి. NSDLకి పంపిస్తారు. కావల్సిన క్రెడిట్‌ను NSDL మీ డిమాట్ అకౌంట్‌లోకి చేర్చే ఏర్పాటు చేస్తుంది.

**13) నా వద్ద ఒకే పేర్ల కలయికతో సర్టిఫికెట్‌లు ఉన్నాయి. అయితే పేర్ల క్రమంలో తేడాలున్నాయి. కొన్ని సర్టిఫికెట్లలో నేను మొదటి హోల్డర్‌ను, నా భార్య రెండవ హోల్డరు, మరికొన్ని సర్టిఫికెట్లలో నా భార్య మొదటి హోల్డరు, నేను రెండవ హోల్డరు. ఈ సర్టిఫికెట్లను డీమెటీరియలైజేషనన్ చేయడానికి నేను రెండు విడివిడి అకౌంట్‌లను తెరవాలా?**

కంపెనీకి లిఖిత పూర్వక అభ్యర్థనను ఇవ్వడం ద్వారా ఉమ్మడి హోల్డర్ల పేర్ల క్రమాన్ని మార్చుకోవచ్చు. ఇది బదిలీకాదు. ఉమ్మడి హోల్డర్ల పేర్ల క్రమాన్ని మార్చడాన్ని 'ట్రాన్స్‌పొజిషన్' అంటారు. అయితే ఈ ట్రాన్స్‌పోజిషన్ సౌకర్యాన్ని ఒక ఫోలియోలో ఉన్న మొత్తం హోల్డింగ్‌ల కోసం ఉపయోగించుకోవచ్చు. హోల్డింగ్‌లోని ఏవో ఒకక భాగానికి మాత్రం కాదు.

ఒకే సెట్‌గా జాయింట్ హోల్డర్లు వివిధ పేర్ల క్రమంలో సెక్యూరిటీలను కలిగి ఉంటే ఆయా సెక్యూరిటీల డీమెటీరియలైజేషన్ కోసం బహుళ డిమాట్ అకౌంట్లు తెరవాల్సిన అవసరం లేదు. వివిధ క్రమంలో ఉన్న ఈ సెక్యూరిటీలను "ట్రోన్స్‌పొజిషన్–కం–డిమాట్ ఫెసిలిటీ"ని ఉపయోగించి ఒకే డిమాట్ అకౌంట్‌లో డీమెటీరియలైజ్ చేయవచ్చు. ఈ ప్రయోజనం కోసం డీమెటీరియలైజేషన్ రిక్వెస్ట్ ఫారం (DRF)ను 'ట్రాన్స్‌పొజిషన్–కం–డిమాట్ ఫారం'తో కలిపి డి.పి.కి సమర్పించాలి. పటం 5లో ఈ విషయాన్ని వివరించాం.

## ట్రాన్స్‌పోజిషన్ మరియు డిమాట్ సౌకర్యం

| ఉన్న పేరు | షేర్ సర్టిఫికెట్ | డిమాట్ అకౌంట్ |
|---|---|---|
| ఇద్దరు హోల్డర్లు | ఎ మరియు బి<br>లేదా<br>బి మరియు ఎ | ఎ మరియు బి |
| ముగ్గురు హోల్డర్లు | ఎ, బి, సి<br>లేదా ఎ, సి, బి<br>లేదా బి, ఎ, సి<br>లేదా బి, సి, ఎ<br>లేదా సి, ఎ, బి<br>లేదా సి, బి, ఎ | ఎ, బి మరియు సి |

డిమాట్ అభ్యర్థన ఫారం (DRF), ట్రాన్స్‌పోజిషన్ ఫారంతో సహా కలిపి మీ డి.పి.కి సమర్పించండి.

**పటం 5**

# సెక్యూరిటీల రీమెటీరియలైజేషన్

### 1) నా ఎలక్ట్రానిక్ హోల్డింగ్‌లను తిరిగి పేపర్ సర్టిఫికెట్‌లుగా మార్చుకోవచ్చా?

అవును. మీరు మీ సెక్యూరిటీలను తిరిగి భౌతిక రూపంలోకి మార్చుకోవాలంటే నిర్దేశిత ఫారం లో 'రీమెటీరియలైజేషన్ రిక్వెస్ట్ ఫారం' ను మీ డి.పి.కి సబ్మిట్ చేయాలి. అవసరమైన తనిఖీల తరవాత మీ డి.పి. మీ అభ్యర్థనను NSDL డిపాజిటరీ వ్యవస్థ ద్వారా సంబంధిత ఇష్యూ చేసిన కంపెనీ /ఆర్.టి.ఏ.కు పంపిస్తారు. కంపెనీ/ఆర్.టి.ఏ. మీ సర్టిఫికెట్ లను ముద్రించి మీకు పంపిస్తుంది. ఐతే మీ అభ్యర్థనను సమర్పించేముందు రీమెటీరియలైజేషన్ చార్జీల గురించి తెలుసుకోండి.

## సెక్యూరిటీల బదిలీ, మార్కెట్ వాణిజ్యాల పరిష్కారాలు

### 1) డి మెటీరియలైజ్ చేసిన సెక్యూరిటీలను అమ్మడం ఎలా?

డి మెటీరియలైజ్ చేసిన సెక్యూరిటీలను అమ్మే కార్య సరళి చాలా సులువైనది. దీనిని క్రింద వివరించాం.

a) మీరు మీస్టాక్ బ్రోకర్ కు అమ్మే సూచనను ఇవ్వాలి.

b) మీ అమ్మే ఆర్డర్ అమలు లోకి రాగానే మీకు మీ ఆర్డర్ యొక్క అమలు సమాచారం అందుతుంది. అప్పుడు మీరు మీ పే-ఇన్ బాధ్యతను నిర్వర్తించడానికి అమ్మివేసిన మీ సెక్యూరిటీలను మీ స్టాక్ బ్రోకర్ కు ఇవ్వాలి. దీని కోసం మీరు సరిగా నింపిన 'డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్' ను మీ డి.పి. నిర్దేశించిన సమయం లోపు మీ డి.పి. కి సమర్పించాలి.

c) DIS లో మీరు మీ డి.పి. కి స్పష్టంగా మీరు అమ్మిన సెక్యూరిటీల సంఖ్య ను మీ అకౌంట్ నుంచి డెబిట్ చేయమని, మీ బ్రోకర్ క్లియరింగ్ అకౌంట్ లో జమ చేయమని సూచన ఇవ్వాలి. NSDL, SPEED-e సర్వీసుల ద్వారా ఆన్లైన్ లో ఎలక్ట్రానిక్ సూచన కూడా ఇవ్వవచ్చు.

d) ఒక్క సారి మీ సూచనను మీ డి.పి. విజయవంతంగా ప్రాసెస్ చేసిన తరవాత మీ బ్రోకర్‌కు షేర్లు అందుతాయిబీ సెక్యూరిటీల పే-ఇన్‌ను క్లియరింగ్ కార్పొరేషన్‌కు అందజేస్తారు.

e) క్లియరింగ్ కార్పొరేషన్ నుంచి పే అవుట్ (నిధులు) లభించిన వెంటనే మీ బ్రోకర్ మీ షేర్ల అమ్మకం ఫలితంగా వచ్చిన మొత్తాన్ని మీరు లింక్ చేసిన బ్యాంకు అకౌంట్‌లో జమ చేస్తారు.

## 2) నేను సెక్యూరిటీలను డిమాట్ రూపంలో కొనాలంటే ఏం చేయాలి?

డిమాట్ రూపంలో సెక్యూరిటీలను కొనడం ప్రక్రియ చాలా సులువు. దీనిని కింద వివరించాం.

ఎ) మీరు మీ స్టాక్ బ్రోకర్‌కి కొనే సూచనను ఇవ్వాలి.

బి) మీ కొనే ఆర్డరు అమలైన తరువాత మీ ఆర్డరు అమలుకు సంబంధించిన అనుమతి మీకు వచ్చిన వెంటనే మీ స్టాక్ బ్రోకర్‌కి మీ పే-ఇన్ బాధ్యతను (నిధులు) తీర్చుకోవడానికి సరిపోయిన మొత్తాన్ని చెల్లించాలి.

సి) మీ బ్రోకర్ పే-అవుట్ (సెక్యూరిటీలు) డే నాడు అకౌంట్ క్లియర్ కాగానే సెక్యూరిటీల క్రెడిట్‌ని పొందుతాడు.

డి) మీ బ్రోకరు తన డి.పి. క్లియరింగ్ అకౌంట్‌ని డెబిట్ చేయమని మీరు కొన్న సెక్యూరిటీల క్రెడిట్‌ని మీ డిమాట్ అకౌంట్‌లో చేర్చమని సూచనలు ఇస్తాడు.

ఇ) మీరు డిమాట్ అకౌంట్‌లో స్టాండింగ్ సూచనను ఇవ్వనట్లయితే మీ డి.పి.కి క్రెడిట్ అందిన వెంటనే "రిసీట్ సూచనలు" ఇవ్వాల్సి ఉంటుంది.

ఎఫ్) మీ బ్రోకర్ బుక్ క్లోషర్ కంటే ముందు సెక్యూరిటీలను మీ అకౌంట్‌లోకి బదిలీ చేశారా లేదా చూసుకోవాలి. ఒకవేళ సెక్యూరిటీలు మీ బ్రోకర్ అకౌంట్‌లోనే ఉంటే కంపెనీ డివిడెండ్‌లు, బోనస్ వంటి కార్పొరేట్ లాభాలను బ్రోకర్‌కే ఇస్తుంది. అటువంటప్పుడు ఆయా లాభాలను మీ బ్రోకర్ నుంచి మీరు తీసుకోవాలి.

## 3) "మార్కెట్ ట్రేడ్స్" "ఆఫ్ మార్కెట్ ట్రేడ్స్" అంటే ఏమిటి?

క్లియరింగ్ కార్పొరేషన్ ద్వారా పరిష్కరించబడిన ట్రేడ్‌ని "మార్కెట్ ట్రేడ్" అంటారు. ఈ ట్రేడ్‌లను గుర్తించిన స్టాక్ ఎక్స్ఛేంజ్ వేదికపై స్టాక్ బ్రోకర్ల ద్వారా చేస్తారు. "ఆఫ్ మార్కెట్ ట్రేడ్" అంటే క్లియరింగ్ కార్పొరేషన్ జోక్యం లేకుండా రెండు పక్షాల మధ్య నేరుగా ఏర్పడిన పరిష్కారం.

## 4) "ఇంటర్ డిపాజిటరీ ట్రాన్స్‌ఫర్" ISIN నైనా ఇతర డిపాజిటరీలోకి బదిలీ చేయడానికి వీలుంటుందా?

ఒక డిపిజిటరీలోని డిమాట్ అకౌంట్‌లో గల సెక్యూరిటీలను వేరే డిపాజిటరీలో గల డిమాట్ అకౌంట్‌లోకి బదిలీ చేయడాన్ని "ఇంటర్ డిపాజిటరీ ట్రాన్స్‌ఫర్" (IDT) అని అంటారు. రెండు డిపాజిటరీలలో చలనశీలంగా ఉన్న ISIN లలో మాత్రమే IDT సాధ్యమవుతుంది.

## 5) పాక్షిక అకౌంట్ బదిలీ అంటే ఏమిటి?

సెటిల్‌మెంట్ సూచనను ఇచ్చిన సమయంలో మీ డిమాట్ అకౌంట్‌లో ఉన్న సంఖ్య కన్నా మీరు పే-ఇన్ సూచనలో ఇచ్చిన సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడు మీ డిమాట్ అకౌంట్ మీ అకౌంట్‌లో ఉన్నంత మేరకే డెబిట్ చేస్తుంది. ఆఫ్ మార్కెట్ బదిలీ అయితే కనుక సరిపోయినంతగా బాలెన్స్ లేకపోతే మొత్తం సూచన వ్యర్థమవుతుంది. అంటే, డెబిట్ జరగదు.

## 6) మార్కెట్ టైప్ మరియు సెటిల్‌మెంట్ నంబర్ అంటే ఏమిటి?

ప్రతి స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వివిధ వాణిజ్య కిటికీలలో వేరువేరు రకాల లావాదేవీలు జరుగుతూ ఉంటాయి. ఈ కిటికీలను మార్కెట్ టైప్ మరియు సెటిల్‌మెంట్ నంబర్ యొక్క విలక్షణమైన కలయిక ద్వారా గుర్తిస్తారు. మీ డెలివరీ సూచన స్లిప్పులో మీరు సరైన మార్కెట్ టైప్ మరియు సెటిల్‌మెంట్ నంబర్‌లను (ఈ రెండింటినీ కలిపి డిపాజిటరీ వ్యవస్థలో సెటిల్‌మెంట్ వివరాలు అంటారు) ఇవ్వడం చాలా ముఖ్యం. మీ పే-ఇన్ బాధ్యతలు సరిగ్గా పరిష్కారం కావాలంటే ఇది అవసరం. ఈ వివరాలను బ్రోకర్ ఇచ్చిన కాంట్రాక్ట్ నోట్‌లో చూడవచ్చు.

## 7) T+ 2 రోలింగ్ సెటిల్‌మెంట్ చక్రం అంటే ఏమిటి?

T+2 రోలింగ్ సెటిల్‌మెంట్ పద్ధతిలో స్టాక్ ఎక్స్ఛేంజ్ వేదికపై జరుగుతున్న లావాదేవీలు (అమ్మడం, కొనడం) మొదటిరోజు (T) సంబంధిత క్లియరింగ్ కార్పొరేషన్ రెండు రోజుల తరువాత అంటే మూడవ రోజు (T+2) పరిష్కారమవుతాయి. ఉదాహరణకు, సోమవారం నాడు చేపట్టిన లావాదేవీలు బుధవారం నాడు పరిష్కారమవుతాయి (అన్ని రోజులు వర్కింగ్ డేలు అయినప్పుడు). అదే విధంగా మంగళవారం నాడు చేపట్టిన గురువారం నాడు పరిష్కారమవుతాయి. ఈ రకమైన సెటిల్‌మెంట్ పద&ధతిని T+2 రోలింగ్ సెటిల్‌మెంట్ అంటారు.

ప్రతి సెటిల్‌మెంట్‌కి సెర్క్యూరిటీలు, ఫండ్‌ల పే-ఇన్ మరియు పే-అవుట్‌ల కాలవ్యవధిని క్లియరింగ్ కార్పొరేషన్‌లు నిర్దేశిస్తాయి. స్టాక్ బ్రోకర్లు వీటిని పాటించాల్సి ఉంటుంది. వారు పాటించడానికి వీలుగా డి.పి.లు క్లయింట్‌లు అమ్మే లావాదేవీలు చేస్తున్నప్పుడు సెక్యూరిటీల పే-ఇన్ కోసం కాలవ్యవధిని నిర్దేశిస్తాయి (ఫండ్‌ల సెటిల్‌మెంట్‌లు బ్యాంకుల ద్వారా అవుతాయి గనుక డిపాజిటరీ వ్యవస&థకు సంబంధం ఉండదు.)

## 8) T+ 2 రోలింగ్ సెటిల్‌మెంట్ చక్రం విషయంలో నేను నా బ్రోకర్ / అధీకృత వ్యక్తి ద్వారా సోమవారం నాడు షేర్లను అమ్మితే డెలివరీ సూచనను నా డి.పి.కి ఎప్పుడు ఇవ్వాలి.

సోమవారం లావాదేవీ జరిగింది గనుక సెక్యూరిటీల పే-ఇన్ బుధవారం నాడు అవుతుంది. అంటే క్లియరింగ్ కార్పొరేషన్ బుధవారం నాడు కాలాన్ని నిర్దేశించే లోపు నీ బ్రోకర్ సెక్యూరిటీలను పొందాలి. మీ డి.పి.కి డెలివరీ సూచన స్లిప్పును పరిశీలించి ఆమోదించడానికి సమయం కావాలి కాబట్టి పే-ఇన్‌కి సంబంధించిన సూచనల సమర్పణకు కాలవ్యవధిని నిర్దేశిస్తుంది. (పే-ఇన్ డేట్ అంటే ముందురోజు). మీరు ఇవ్వబడిన కాలవ్యవధి, రోజు కంటే మీ డెలివరీ సూచన స్లిప్పు మీ డి.పి.కి అందేలా చూసుకోవాలి. అంటే, మీ బ్రోకర్ నుంచి మీ అమ్మకం

ఆర్డర్‌కు సంబంధించిన నిర్ధారణ అందిన వెంటనే మీ డి.పి.కి మీ డెలివరీ సూచన స్లిప్పును అందజేయడం మంచిది.

## 9) పే-ఇన్ కోసం సూచన స్లిప్పుల సమర్పణకు సంబంధించిన డెడ్‌లైన్‌లను నేను ఎలా తెలుసుకోవాలి?

మీ డి.పి. మీరు డెలివరీ సూచన స్లిప్పులను సమర్పించడానికి పాటించవలసిన కాలవ్యవధిని నిర్దేశించి మీకు తెలియజేస్తారు. సాధారణంగా వీటిని DIS చిన్న పుస్తకంలో ముద్రిస్తారు. మీకు సమాచారం ఇవ్వడం కోసం వీటిని మీ డి.పి. మీకు అందజేస్తారు.

## 10) నేను షేర్లను కొన్నప్పుడు నా బ్రోకర్ నుంచి సెక్యూరిటీలను ఏ సమయం వరకు పొందవచ్చు?

క్లియరింగ్ మెంబర్ అకౌంట్‌లోకి సెక్యూరిటీలు చేరిన తరువాత ఒక వర్కింగ్ డే లోపు మీ బ్రోకర్ సెక్యూరిటీలను బదిలీ చేయవలసి ఉంటుంది. అయితే మీరు కావల్సిన మొత్తాన్ని మీ బ్రోకర్‌కు చెల్లించి ఉండాలి.

## 11) "ఎట్ క్లయింట్స్ రిస్క్" ఆధారంగా డి.పి. సూచన స్లిప్పును అంగీకరించడం అంటే అర్థం ఏమిటి? దాని ప్రాధాన్యత ఏమిటి?

ప్రతి డి.పి. డెలివరీ సూచన స్లిప్పుల సమర్పణ కోసం కాలవ్యవధిని నిర్దేశిస్తుంది. ఈ డెడ్‌లైన్ కాలం తరువాత మీ సూచన స్లిప్పు డి.పి.కి అందితే మీ డి.పి. దానిని డిపాజిటరీ వ్యవస్థలో అమలుకు సంబంధించి పరిమితమైన లయబిలిటీతో అంగీకరించవచ్చు. ఇటువంటి సందర్భాలలో మీ సూచన స్లిప్పుపై (క్లయింట్ కాపీ మరియు ఆఫీస్ కాపీ) "లేట్‌గా అందింది. సాధ్యమైనంతగా పరిశీలిస్తాం" లేదా "లేట్, క్లయింట్ రిస్క్‌పై తీసుకుంటున్నాము" అనే వర్ణనల స్టాంపు వేసి

తీసుకుంటారు. ఏదైనా కారణం చేత లేట్‌గా తీసుకున్న సూచనను డిపాజిటరీ వ్యవస్థలో విజయవంతంగా డి.పి. అమలు చేయలేకపోతే, దీనివల్ల క్లయింట్ తన పే-ఇన్ బాధ్యతను నిర్వహించలేకపోవడం విత్తపరమైన నష్టం పొందడం (వేలం పాట ఛార్జీలు మొదలైనవి) జరిగితే ఆ నష్టానికి డి.పి.ని బాధ్యుడిగా చేయలేం.

## 12) డెలివరీ సూచన స్లిప్పుల విషయంలో నేను ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?

డెలివరీ సూచన స్లిప్పులు మీ బాంక్ అకౌంట్ చెక్కు బుక్కును పోలి ఉంటాయి. మీ DIS విషయంలో ఈ అంశాల పట్ల జాగ్రత్త వహించాలి.

ఎ) మీ డి.పి. నుంచి DIS పుస్తకాన్ని మీరు తీసుకోవాలి. విడిగా ఉన్న స్లిప్పులను అంగీకరించకండి. (తక్షణ అవసరం కోసం తప్ప)

బి) ప్రతి DIS ముందుగానే ముద్రితమై క్రమసంఖ్యలో నంబర్‌లు కలిగి ఉండేలా చూసుకోండి.

సి) మీ క్లయింట్ ఐడి ప్రతి DIS పై ముందుగానే ముద్రితమై ఉండేలా లేదా ముందుగానే స్టాంపు వేసి ఉండేలా చూసుకోండి.

డి) మీ DISను ఇంకెవరికీ ఇవ్వకండి. మీకు అవసరమైనప్పుడు మీరు దానిని నింపి మీ డి.పి.కి అందించండి.

ఇ) మీ DIS పుస్తకాన్ని జాగ్రత్తగా పెట్టుకోండి. ఆ పుస్తకాన్ని గాని, లేదా ఒక స్లిప్పును కాని పోగొట్టుకున్నా, ఎక్కడ పెట్టారో మర్చిపోయినా తక్షణమే లిఖిత పూర్వకంగా మీ డి.పి.కి తెలియజేయండి.

ఎఫ్) DISలో ఒక సూచన కన్నా ఎక్కువ సూచనలు ఇవ్వడానికి స్థలం ఉన్నప్పటికీ మీరు వాటిని ఉపయోగించకపోతే మీ డి.పి.కి ఇవ్వడానికంటే ముందు ఆ ఖాళీ స్థలాన్ని లేదా లైన్‌లను కొట్టివేయడం మర్చిపోకండి. తద్వారా దురుపయోగాన్ని ఆపవచ్చు.

జి) డి.పి.కి ఇవ్వడానికంటే ముందు సూచన స్లిప్పులను అన్ని కావల్సిన అంశాలతో సరిగా నింపడం, అందరు జాయింట్ హోల్డర్ల సంతకాలు తీసుకోవడం జరిగాయా లేదా చూసుకోండి.

## 13) డెలివరీ సూచన స్లిప్పుపై ఇచ్చిన "ఎక్సిక్యూషన్ తేదీ" అంటే ఏమిటి?

ఎక్సిక్యూషన్ తేదీ అంటే సెక్యూరిటీలు మీ అకౌంట్ నుంచి వాస్తవంగా డెబిట్ అయిన తేది. డెలివరీ సూచన స్లిప్పుపై రాసిన ఎక్సిక్యూషన్ తేదీ నాడు సూచన అమలు జరిగిందా లేదా చూసుకోవడానికి మీ డి.పి. డిపాజిటరీ సిస్టంలో దానిని నమోదు చేయాలి. మీ అకౌంట్‌లో నుంచి సెక్యూరిటీలు ఏ తేదీన డెబిట్ కావాలనుకుంటారో ఆ తేదీ కంటే చాలా ముందుగానే మీరు సూచనను ఇవ్వండి. (DIS లో పేర్కొన్న ఎక్సిక్యూషన్ తేదీ నాడు మాత్రమే మీ అకౌంట్ నుంచి డెబిట్ అవుతాయి.)

## 14) భవిష్యత్తు ఎక్సిక్యూషన్ తేదీ పేర్కొంటూ డెలివరీ సూచన ఇవ్వడం ద్వారా నాకు కలిగే లాభం ఏమిటి?

సమయాభావం వల్ల కాని లేదా చివరి క్షణంలో పరుగులు పెట్టడం వల్ల గాని సూచన అమలు కాకపోవడం అనే నష్టభయాన్ని భవిష్యత్తులో తేదీ ఇచ్చే సూచన ద్వారా నివారించవచ్చు. మీరు అనుకున్న రోజు, మీరు అనుకున్న లబ్ధిదారుని అకౌంట్‌లోకి షేర్లు మొదలైనవి బదిలీ కావడానికి నిర్ధారించుకోవడానికి ఈ సౌకర్యాన్ని మీరు ఉపయోగించుకోవచ్చు.

## 15) ఆఫ్ మార్కెట్ బదిలీల విషయంలో "రీజన్ / పర్పస్" మరియు "కన్సిడరేషన్" అంటే అర్థం ఏమిటి?

SEBI మార్గదర్శకాల ప్రకారం ఆఫ్ మార్కెట్ బదిలీలను చేపట్టినప్పుడు ఆ బదిలీ కోసం సమర్పించిన డెలివరీ స్లిప్పులో కారణాలను, ప్రయోజనాలను రాయాల్సి ఉంటుంది.

DIS చిన్న పుస్తకంలో "రీజన్ / పర్పస్"లకు సంబంధించిన వివిధ ప్రత్యామ్నాయలు ఇవ్వబడినాయి. వీటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకొని మీ DIS లో పేర్కొనాలి.

ఒకవేళ బదిలీ యొక్క "రీజన్ / పర్పస్" "ఆఫ్ మార్కెట్ అమ్మకం అయితే కన్సిడరేషన్ మొత్తంతో పాటు ఈ కింద వివరాలను కూడా మీరు ఇవ్వవలసి ఉంటుంది.

ఎ) పేమెంట్ తేదీ

బి) పేమెంట్ విధానం (ద్రవ్యం, చెక్కు, ఎలక్ట్రానిక్ పేమెంట్)

సి) ఒకవేళ పేమెంట్ విధానం చెక్కు లేదా ఎలక్ట్రానికి పేమెంట్ అయితే బదిలీ చేస్తున్న వారి పేరు, బాంకు అకౌంట్ నంబర్, బాంకు పేరు, ఎలక్ట్రానిక్ పేమెంట్‌ల లావాదేవీల రెఫరెన్స్ నంబరు లేదా చెక్కు పేమెంట్ అయితే చెక్కు నంబర్ అవసరమవుతాయి.

## సెక్యూరిటీల ప్రసారం

### 1) డిమాట్ అకౌంట్‌లకు సంబంధించి ప్రసారం (ట్రాన్స్‌మిషన్) అంటే ఏమిటి?

ట్రాన్స్‌మిషన్ అనేది ఒక చట్టపరమైన ప్రక్రియ. దీనిలో చనిపోయిన అకౌంట్ హోల్డర్‌కు సంబంధించిన సెక్యూరిటీలను అతని బతికిన ఉన్న జాయింట్ హోల్డర్లు / చట్టపరమైన వారసులు / చనిపోయిన అకౌంట్ హోల్డర్ యొక్క నామినీలకు బదిలీ చేసే ప్రక్రియ. డీమెటీరియలైజ్ హోల్డింగ్‌ల సందర్భంలో ట్రాన్స్‌మిషన్ ప్రక్రియ కొంత సులువుగా ఉంటుంది. ఎందుకంటే డిమాట్ అకౌంట్‌లో ఉన్న సెక్యూరిటీలకు సంబంధించి డి.పి.కి కావల్సిన డాక్యుమెంట్లను సమర్పించడం ద్వారా ట్రాన్స్‌మిషన్ ఫార్మాలిటీలను పూర్తి చేయవచ్చు. వివిధ కంపెనీల చుట్టూ తిరగవలసిన అవసరం లేదు.

అకౌంట్ హెూల్డర్ (ఒకే హెూల్డర్ ఐన లేదా జాయింట్ హెూల్డర్లు ఐన) చనిపోతే ప్రసారం ఎలా జరుగుతుందో పాఠం-6 లో చూడవచ్చు.

**ప్రసారం**

| సంఘటన జరిగినప్పుడు | వీరికి అనుగుణంగా ప్రసారం | |
|---|---|---|
| | నామినేషన్ ఇవ్వబడినది | నామినేషన్ ఇవ్వలేదు |
| ఏకైక హెూల్డర్ యొక్క మరణం | నామినీ | చట్టబద్ధమైన వారసుడు (సంక్రమణ ప్రమాణపత్రం /ప్రొబేట్/ లెటర్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం) |
| జాయింట్ హెూల్డర్లలో ఒకరి మరణం | బతికున్న జాయింట్ హెూల్డర్(లు) | బతికున్న జాయింట్ హెూల్డర్లు |
| అందరు జాయింట్ హెూల్డర్ల మరణం | నామినీ | చట్టబద్ధమైన వారసుడు (సంక్రమణ ప్రమాణపత్రం /ప్రొబేట్/ లెటర్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం) |

**పటం 6**

## 2) ఒకే అకౌంట్ హెూల్డర్ ఉన్న సందర్భంలో ఆ అకౌంట్ హెూల్డర్ చనిపోతే నామినీ కి సెక్యూరిటీల ప్రసారం జరగడానికి కార్య సరళి ఏమిటి?

ఒకే హెూల్డర్ చనిపోయినప్పుడు, సెక్యూరిటీల ప్రసారానికోసం నామినీ సరిగా నింపిన ట్రాన్స్మిషన్ ఫోరమ్ను నోటరీ పబ్లిక్ గాని లేదా గెజిటెడ్ ఆఫీసర్ కానీ అటెస్ట్ చేసిన మరణ ధ్రువీకరణ పత్రంతో బాటు సమర్పించాలి. ఒకవేళ క్లైమంట్ యొకా అకౌంట్ ఆ భాగస్వామితో లేనట్లయితే క్లైమంట్ అకౌంట్ యొక్క క్లయింట్ మాస్టర్ రిపోర్ట్ (సంబంధిత డి. ప్. ధ్రువీకరించిన) ను కూడా ఇవ్వవలసి ఉంటుంది.

### 3) ఒకే హోల్డర్ ఉన్న డీమ్యాట్ అకౌంట్‌లో నామినీ లేకపోతె ఏమవుతుంది?

అటువంటి సందర్భాలలో సెక్యూరిటీలు న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టబద్ధమైన వారసులకు చెందుతాయి. దీని కోసం ఈ డాక్యుమెంట్‌లు కావాలి.

ఎ) సరిగా నింపిన ట్రాన్స్‌మిషన్ ఫారం నోటరీ లేదా గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేసిన మరణ ధ్రువ పత్రం

బి) నోటరీ పబ్లిక్ లేదా గెజిటెడ్ ఆఫీసర్ ధ్రువ పరచిన మరణ ప్రమాణపత్రం కాపీ.

సి) నోటరీ పబ్లిక్ లేదా గెజిటెడ్ ఆఫీసర్ ధ్రువపరచిన సంక్రమణ ప్రమాణ పత్రం కాపీ

డి) చనిపోయిన వ్యక్తి వీలునామా రాయనట్లైతే అధికార పరిధి ఉన్న న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వు.

ఇ) విల్లార్ యొక్క ప్రొబేట్ కాపీ

ఎఫ్) నోటరీ పబ్లిక్ లేదా గెజిటెడ్ ఆఫీసర్ ధ్రువపరచిన లెటర్ అఫ్ అడ్మినిస్ట్రేషన్

జి) క్లెయిమ్ చేస్తున్న వారి అకౌంట్ అదే భాగస్వామి వద్ద లేకుంటే, క్లెయిమ్ చేస్తున్న వారి అకౌంట్ యొక్క క్లయింట్ మాస్టర్ రిపోర్ట్ (సంబంధిత డి.ప్. ధ్రువపరచి ఉండాలి.)

ప్రసారం చేయబడిన సెక్యూరిటీల విలువ 5,00,000/– (ప్రసారం కోసం దరఖాస్తు చేసుకొన్నరోజున) కంటే తక్కువైతే డి.ప్. ఈ డాక్యుమెంట్ల ఆధారంగా మీ అభ్యర్థనను ప్రాసెస్ చేయవచ్చు.

ఎ) సరిగా నింపిన ప్రసార ఫారం

బి) నోటరీ పబ్లిక్ లేదా గెజిటెడ్ఆఫీసర్ అట్టేస్ట్ చేసిన మరణ ధ్రువ పత్రం

సి) నష్ట పరిహార పత్రం (నిర్దేశిత రూపంలో)

డి) అఫిడవిట్ (నిర్దేశిత రూపంలో)

ఎఫ్) నిర్దేశిత రూపంలో ఆక్షేపణ లేదు అనే తెలిపే ప్రమాణ పత్రం లేదా కుటుంబ సెటిల్ మెంట్ డీడ్

జి) ఒకే భాగస్వామివద్ద క్లెయిమ్ చేస్తున్న వారి అకౌంట్ లేనట్లయితే క్లెయిమ్ చేస్తున్న వారి అకౌంట్ యొక్క క్లయింట్ మాస్టర్ రిపోర్ట్ (సంబంధిత డి.పి. చేత ధ్రువపరచబడి ఉండాలి.)

## 4) ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది జాయింట్ హోల్డర్లు చనిపోయినప్పుడు ప్రసారం ప్రక్రియ కార్య సరళి ఏమి?

అటువంటి సందర్భాలలో సెక్యూరిటీలు నామినేషన్‌తో సంబంధం లేకుండా బతికున్న హోల్డర్(ల)కు ప్రసారం అవుతాయి. ఉదాహరణకు, ఒక అకౌంట్ జాయింట్‌గా శ్రీ ఏ., శ్రీ బి. మరియు శ్రీమతి సి ల పేరిట ఉందనుకొందాం. ఒకవేళ శ్రీ బి చనిపోతే బతికున్న హోల్డర్ లు, అంటే శ్రీ ఏ మరియు శ్రీమతి సి లకు సెక్యూరిటీలు ప్రసారం అవుతాయి. బతికున్న హోల్డర్‌లు ఈ డాక్యుమెంట్ లను డి.ప్ కి సమర్పించాలి.

ఎ) సరిగా నింపిన ప్రసార ఫారం

బి) నోటరీ పబ్లిక్ లేదా గెజిటెడ్ ఆఫీసర్ అటెస్ట్ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం.

ఈ డాక్యుమెంట్లను రూఢి చేసుకొని సంతృప్తి పొందిన తరవాత డి.ప్. బ్రతికున్న హెూల్డర్‌ల అకౌంట్ కు సెక్యూరిటీలను పంపించి చనిపోయిన వ్యక్తి యొక్క అకౌంట్ ను మూసి వేస్తారు.

## 5) "ట్రాన్స్మిషన్ -కం- డీమ్యాట్ " అంటే అర్థమేమిటి?

జాయింట్ హెూల్డర్లలో ఒకరు సెక్యూరిటీలను భౌతిక రూపంలో పెట్టాలని, మిగతా వారు సెక్యూరిటీ లు తమ పేర డీమ్యాట్ రూపంలో ప్రసారం చెందాలని భావిస్తున్న సందర్భంలో 'ట్రాన్స్మిషన్ -కం- డీమ్యాట్ " చాలా ఉపయోగకరమైన సౌకర్యం. ఈ సౌకర్యాన్ని ఉపయోగించి జాయింట్ హెూల్డర్లలో చనిపోయిన వారి పేరును తొలగించడం, సెక్యూరిటీల డి మెటీరియాలైజేషన్ అనే రెండు లక్ష్యాలను ఒకే సారి సాధించవచ్చు. దీనిని పటం – 7 లో చూడవచ్చు.

## ట్రాన్స్‌మిషన్ మరియు డిమాట్ సౌకర్యం

| షేర్ సర్టిఫికెట్ | ఈ సందర్భంలో | డిమాట్ అకౌంట్ |
|---|---|---|
| ఎ మరియు బి<br>లేదా<br>బి మరియు ఎ | ఒక హోల్డరు<br>మరణం - ఎ | బి |
| ఎ, బి మరియు సి<br>(ఏ క్రమంలోనైనా) | ఇద్దరు హోల్డర్ల<br>మరణం - ఎ మరియు బి | సి |

ట్రాన్స్‌పోజిషన్ ఫారం, మరణ ధృవీకరణ పత్రం(లు) తో సహా DRFను కలిపి మీ డి.పి.కి సమర్పించండి.

పటం 7

## నామినేషన్

### 1) 'నామినేషన్' అంటే అర్థం ఏమిటి?

నామినేషన్ అనేది ఒక సులువైన ప్రక్రియ. దీనిలో సెక్యూరిటీల హోల్డర్ ఒకవేళ తాను చనిపోతే ఆయా సెక్యూరిటీలను ఎవరు పొందుతారు అనే విషయాన్న తెలియచేస్తాడు నామినేషన్ ప్రక్రియను డీ మార్ట్ అకౌంటును ప్రారంభించినప్పుడు లేదా ఆ తరువాత గాని పూర్తి చేయవచ్చు.

### 2) ఎవరు నామినేట్ చేయవచ్చు?

డీమ్యాట్ అకౌంట్ ను వ్యక్తిగతంగా కానీ, జాయింట్‌గా కానీ కలిగిన వ్యక్తులు నామినేట్ చేయవచ్చు. సొసైటీ, ట్రస్ట్, కార్పొరేట్ సంస్థలు, భాగస్వామ్య సంస్థలు, హిందూ అవిభక్త కుటుంబపు కర్త, పవర్ ఆఫ్ అటార్నీ వంటి వక్తులు కాని హోల్డర్ లు నామినేట్ చేయలేరు.

### 3) జాయింట్ హోల్డర్లు నామినేట్ చేయవచ్చా?

అవును. జాయింట్ హోల్డర్ల అకౌంట్ లకు నామినేషన్ ను అనుమతిస్తారు. ఐతే జాయింట్ హోల్డర్లలో ఎవరైనా ఒకరు చనిపోతే మిగతా వారికి సెక్యూరిటీ లు చెందుతాయి. అందరు జాయింట్ హోల్డర్లు చని పోతేనే నామినీకి సెక్యూరిటీలు చెందుతాయి. (ఒకవేళ నామినేషన్ ఇచ్చినట్లయితే, లేకపోతె చట్టపరమైన వారసులకు చెందుతాయి.)

### 4) NRI నామినేట్ చేయవచ్చా?

అవును. NRI నేరుగా నామినేట్ చేయవచ్చు. ఐతే పవర్ అఫ్ అటార్నీ హోల్డర్ NRI తరపున నామినేట్ చేయలేరు.

### 5) మైనర్ నామినేట్ చేయవచ్చా?

వీలు లేదు. మైనర్ నేరుగా కాని లేదా తన సంరక్షకుడి ద్వారా గాని నామినేట్ చేయడానికి వీలు లేదు.

### 6) నామినీగా ఎవరిని నియమించవచ్చు?

కేవలం వ్యక్తి మాత్రమే నామినీగా ఉండవచ్చు. సొసైటీ, ట్రస్ట్, కార్పొరేట్ సంస్థలు, భాగస్వామ్య సంస్థలు, హిందూ అవిభక్త కుటుంబపు కర్త, పవర్ అఫ్ అటార్నీ వంటి వక్తులు కాని హోల్డర్ లు డీమ్యాట్ అకౌంట్‌లో నామినీగా ఉండలేరు.

## 7) ఒకరి కన్నా ఎక్కువ మంది నామినీలుగా ఉండవచ్చా?

అవును. ప్రస్తుతం, ఒక డీమ్యాట్ అకౌంట్ కు ముగ్గురిని మామినట్ చేయవచ్చు. ఇద్దరు లేదా ముగ్గురు నామినీలను పేర్కొంటే అకౌంట్ హోల్డర్ చనిపోతే వివిధ సెక్యూరిటీలను ఏ నిష్పత్తి లో వారికి పంచాలన్న విషయాన్నీ కూడా తెలపాలి.

## 8) మైనర్ నామినీగా ఉండవచ్చా?

అవును. మైనర్ నామినీ గా ఉండవచ్చు. డీమ్యాట్ అకౌంట్ లో మైనర్ ను నామినీగా పేర్కొంటే, అతడు/ఆమె యొక్క సంరక్షకుడి వివరాలను తెలపాలి.

## 9) డిమాట అకౌంట్‌లో ఉన్న ప్రతి సెక్యూరిటీకి విడివిడిగా నామినేషన్ చేయాలా?

అవసరం లేదు. నామినేషన్ ను సెక్యూరిటీ ప్రకారం కాక అకౌంట్ ప్రకారం చేయవచ్చు. అంటే, ఒకవేళ అకౌన్ట్ హోల్డర్ చనిపోతే, ఆ డెంట్ అకౌంట్ లో ఉ న్న సెక్యూర్టీలన్నీ ముందుగానే రిజిస్టర్ చేసిన నిష్పత్తిలో నామినీ%ళి%ల%రి%కి ప్రాసారమవుతాయి. మీరు వేర్వేరు సెక్యూరిటీలకు వేర్వేరు నామినీలను పెట్టదలచుకొంటే, సెక్యూరిటీలను వేరువేరు డీమ్యాట్ అకౌంట్ లలో పెట్టి మీకు ఇష్టమైన వారిని నామినీలు గా పెట్టండి.

## 10) NRI నామినీగా ఉండవచ్చా?

అవును. అమలు లో ఉన్న విదేశ మారక ద్రవ్య నిబంధనలననుసరించి NRI ని డీమ్యాట్ అకౌంట్‌లో నామినీగా పెట్టవచ్చు.

## 11) నామినీ ని నియమించడానికి కార్య సరళి ఏమిటి?

అకౌంట్ తెరుస్తున్నప్పుడు డిమాట్ అకౌంట్ హోల్డర్లు నామినీ(లు)కి సంబంధించిన సమాచారాన్ని తెలపాలి. ఒక డిమాట్ అకౌంట్ కు ముగ్గురు వేర్వేరు వ్యక్తులను నామినీలుగా పేర్కొనవచ్చు.

అకౌంట్ తెరిచినప్పుడు నామినేషన్ తెలపకపోయినా, లేదా అకౌంట్ హోల్డర్ (లు) తరవాత మార్చాలని అనుకొన్న, నామినేషన్ ఫారంను నింపి డి.పి.కి ఇవ్వాలి.

## 12) నామినీని మార్చవచ్చా?

అవును. మరొకసారి నామినేషన్ ఫారం ను నింపి డి.పి.కి ఇవ్వడం ద్వారా అకౌంట్ హెూల్డర్ నామినీ ని ఏ సమయంలోనైనా మార్చవచ్చు.

## 13) డిమాట్ అకౌంట్‌లో నామినీ ఉండటం అవసరమా?

డిమాట్ అకౌంట్‌లో నామినీ ఉండటం అత్యవసరమేమి కాదు, ఐతే డిమాట్ అకౌంట్‌లో నామిని ఉండటం సిఫారసు చేస్తారు. ఒకవేళ ఏకైక హెూల్డర్ దురదృష్టవశాత్తు చనిపోతే ప్రసారం ప్రక్రియ వేగంగా, సులువుగా చేయవచ్చు. ఒకవేళ మీరు నామినీ పేరు ను అకౌంట్ తెరిచినప్పుడు పేర్కొనడం ఇష్టపడకపోతే, మీరు 'నామినేషన్ చేయదలచుకోలేదు' అని తెలపాలి.

## సెక్యూరిటీలను తాకట్టు, కుదువ పెట్టడం.

### 1) షేర్లను తాకట్టు పెట్టడం అంటే అర్థమేమిటి?

తాకట్టు తీసుకున్న వారికి ఇచ్చిన ఎక్స్‌పోజర్‌కి సెక్యూరిటీగా లేదా సమానాంతరంగా షేర్లను ఒక వ్యక్తి (తాకట్టు పెట్టిన వ్యక్తి) మరొక వ్యక్తి (తాకట్టు తీసుకొన్న వ్యక్తి)కి ఇవ్వడం తాకట్టు. సాధారణంగా సంబంధిత షేర్ హోల్డర్ షేర్ల పై తీసుకొన్న అప్పుకు ప్రతిగా షేర్లను తాకట్టు పెడతాడు.

### 2. నా బాంకు సెక్యూరిటీలపై అప్పు ఇచ్చే సౌకర్యం ఉపయోగించుకోవాలంటే నా డిమాట్ అకౌంట్‌లో ఉన్న షేర్లను తాకట్టు పెట్టడం ఎలా?

దీనికి సంబంధించిన కార్య సరళి ఇది

ఎ) మీరు మీ బ్యాంకు లో అప్పు మొత్తం, కాల వ్యవధి, వడ్డీ రేటు, సమాంతరంగా ఏ రకమైన షేర్లను పెట్టాలి వంటి అంశాలపై ఒక ఒప్పందానికి రావాలి. ఏ ఒప్పందం యొక్క వ్యాపార అంశాలు పరస్పర సంప్రదింపులపై ఆధ్వారపడి ఉంటుంది కనుక ఇది డిపాజిటరీ పరిధి లోకి రాదు.

బి) మీరిద్దరూ (తాకట్టు పెట్టేవారు), బ్యాంకు/ అప్పిచ్చేవారు (తాకట్టు తీసుకొనే వారు) ఒకే డిపాజిటరీలో డీమ్యాట్ అకౌంట్లు కలిగి ఉండాలి. (ఒకే డి.పై.లో లేదా వేర్వేరు డి.ప్. లతో)

సి) మీరుతాకట్టు పెట్టె వారుగా సరిగా నింపిన 'ప్లెడ్జి ఇనీషియేషన్ సూచన స్లిప్' ని మీ డి.పి. కి సమర్పించడం ద్వారా తాకట్టు ను ప్రారంభించాలి.

డి) మీ డి.పి. మీ సూచనను ప్రొసెస్ చేసిన వెంటనే వివరాలను బ్యాంకు / అప్పిచ్చేవారి డి.పి.లో చూడవచ్చు. ఆ తరవాత తాకట్టు తీసుకొనే వారు 'ప్లెడ్జి కన్ఫర్మేషన్ సూచన స్లిప్' ను తన డి.పై. ఇస్తాడు. (దీనికి బదులుగా తాకట్టు తీసుకొనే వారు తమ డిమాట్ అకౌంట్‌లో ఆటోమాటిక్ ప్లెడ్జి కన్ఫర్మేషన్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చు.)

ఈ సూచనల ఆధారంగా డిపాజిటరీ వ్యవస్థలో తాకట్టు సృజించబడుతుంది.

### 3) సెక్యూరిటీలపై తాకట్టు సృజించబడితే ఏర్పడే ప్రభావమేమి?

ఒక్కసారి తాకట్టు సూచనను డిపాజిటరీ వ్యవస్థ ఖాయపరిస్తే, దాన్లోని సెక్యూరిటీలు తాకట్టు పెట్టిన వారి డీమ్యాట్ అకౌంట్ లో దిగ్బంధం అవుతాయి. ఈ దిగ్బంధం ఉన్నత కాలం, తాకట్టు పెట్టిన వారు ఆ సెక్యూరిటీలను అమ్మలేరు.

### 4) తీసుకొన్న అప్పు తీరిన తర్వాత నేను తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను నా డీమ్యాట్ అకౌంట్‌లోకి ఫ్రీ బాలన్స్‌గా తెచ్చుకోవాలంటే ఏం చెయ్యాలి?

అప్పు తీర్చిన తరవాత తాకట్టు పెట్టిన వారు డి.పి.కి 'ప్లెడ్జి క్లోజర్ ఇనీషియేషన్ స్లిప్'ను సరిగా నింపి సమర్పించాలి. దీనిని అంగీకరించిన తరవాత ఆ సమాచారాన్ని తాకట్టు పెట్టుకొన్న వారి డి.పి. కి పంపుతారు. తాకట్టు పెట్టుకొన్న వారు 'ప్లెడ్జి క్లోజర్ కన్ఫర్మేషన్ సూచన'ను తన డి.పి.కి ఇస్తారు. (దీనికి బదులుగా తాకట్టు పెట్టుకొన్న వారు తాకట్టు పెట్టిన వారి అభ్యర్థన కోసం వేచి చూడకుండానే తమ డి.పి.కి తాకట్టును క్లోజ్ చెయ్యమని సూచన ఇవ్వవచ్చు.)

### 5) నేను తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను మార్చవచ్చా?

అవును. ఒకవేళ అప్పు ఇచ్చిన వారు అంగీకరిస్తే మీరు తాకట్టుగా పెట్టిన సెక్యూరిటీలను మార్చవచ్చు. ఈ ప్రయోజనం కోసం,ప్రస్తుత తాకట్టు ను మూసి వేసి కొత్త తాకట్టును సృజించమని కొత్త అభ్యర్థనను ఇవ్వాలి.

## 6) తాకట్టు పెట్టిన సెక్యూరిటీలపై డివిడెండ్‌లను ఎవరికి వస్తుంది?

తాకట్టు కాలవ్యవధిలో బెనిఫీయల్ సొంతదారుగా తాకట్టు తీసుకున్న వ్యక్తి ఉంటాడు. అందువల్ల ఈ కాలవ్యవధిలో కంపెనీ ప్రకటించిన అన్ని కార్పొరేట్ లాభాలు తాకట్టు తీసుకున్న వ్యక్తికి లభిస్తాయి. తాకట్టు పెట్టిన వ్యక్తి తాకట్టు అయినపోయిన తరువాతనే లాభాలను పొందుతాడు. రికార్డు చేసిన తేదీన షేర్లు తాకట్టు పెట్టిన వ్యక్తి అకౌంట్‌లో ఉంటాయి.

## 7) తాకట్టు పెట్టిన షేర్లకు సంబంధించిన బోనస్ షేర్ల పంపిణీ ఏ విధంగా ఉంటుంది?

రికార్డు తేదీన షేర్లు తాకట్టు పెట్టిన స్థితిలో ఉంటే బోనస్ షేర్లు తాకట్టు తీసుకున్న వ్యక్తి అకౌంట్‌లో జమ అవుతాయి. తాకట్టు ముగిసిన తరువాత బోనస్‌తో సహా అన్ని షేర్లు తాకట్టు తీసుకున్న వ్యక్తి అకౌంట్‌లోకి ఫ్రీ బాలెన్స్‌గా జమ అవుతాయి. ఒకవేళ తాకట్టు ప్రారంభమైతే బోనస్‌తో సహా అన్ని షేర్లు తాకట్టు పెట్టిన వ్యక్తి అకౌంట్‌లోకి చేరుతాయి.

## 8) డిజిటల్ LAS సౌకర్యం అంటే ఏమిటి?

డిజిటల్ LAS (షేర్లపై అప్పు) అనే సౌకర్యాన్ని ఆన్‌లైన్‌లో షేర్లపై అప్పు తీసుకునే ప్రక్రియ ఎన్ఎస్‌డిఎల్ ఏర్పటు చేసింది. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకొని డిమాట్ అకౌంట్ హోల్డర్ తన డిమాట్ అకౌంట్‌లో ఉన్న సెక్యూరిటీలను అప్పు ఇచ్చే బాంకుకు తాకట్టు పెట్టడం ద్వారా ఫైనాన్స్ (అప్పు) పొందుతాడు. ఇంకా ఎక్కువ సమాచారం కోసం భాగస్వామ్య బాంకును సంప్రదించండి.

### 9) తాకట్టు, కుదువ పెట్టడం మధ్య తేడా ఏమిటి?

డిపాజిటరీ వ్యవస్థలో తాకట్టుకు, కుదువ పెట్టడానికి మధ్య తేడా ఏమీ లేదు, కేవలం తాకట్టు అప్పు ఇచ్చేవారు ప్రారంభించడం తప్ప. కుదువ పెట్టడంలో కుదువ పెట్టే వ్యక్తి సమ్మతి ఉన్నప్పుడే కుదువ పెట్టడం ప్రారంభం అవుతుంది.

# సెక్యూరిటీలను అప్పు ఇవ్వడం, అప్పు తీసుకోవడం

## 1) సెక్యూరిటీలను అప్పివ్వడం, అప్పు తీసుకోవడం అంటే అర్థమేమిటి? అది ఏ విధంగా పనిచేస్తుంది?

సెక్యూరిటీల అప్పివ్వడం, అప్పు తీసుకోవడం పథకం (SLBS) స్వల్పకాలిక అమ్మకం దారులు తమ తమ బట్వాడా కర్తవ్యాన్ని నిర్వహించడానికో లేదా అనుషంగికదారులు గానో స్టాక్ ఎక్స్ఛేంజి వేదికపై వారికి కావలసిన సెక్యూరిటీలను అప్పు తీసుకోగలిగే యంత్రాంగం. ఈ పథకాన్ని 'ఆమోదం పొందిన మధ్యవర్తులు'గా నమోదయిన క్లియరింగ్ కార్పొరేషన్‌లు నిర్వహిస్తాయి.

ఆమోదం పొందిన మధ్యవర్తి వద్ద 'భాగస్వామి'గా నమోదు చేయించుకున్న స్టాక్ బ్రోకర్లు తమ స్వంత అకౌంట్‌తో గాని, లేదా తమ క్లయింట్‌ల తరఫున గాని SLBS లో పాలుపంచుకోవచ్చు. చిల్లర పెట్టుబడిదారులు ఈ పథకంలో తమ స్టాక్ బ్రోకర్ల ద్వారా అప్పిచ్చేవాడు లేదా అప్పు తీసుకునేవాడుగా పాలుపంచుకోవచ్చు. టీ + 1 పరిష్కారం ఆధారంగా డిపాజిటరీ వ్యవస్థ ద్వారా అప్పివ్వడం, అప్పు తీసుకోవడం కొనసాగుతాయి. డీమెటీరియలైజ్ అయిన రూపంలో కూడా SLBSను అంగీకరిస్తారు.

## 2) సెక్యూరిటీలను అప్పివ్వడం, అప్పు తీసుకోవడం వల్ల లాభాలేవి?

SLBS ఒక మార్కెట్ అథారిటీ వ్యవస్థ. సెక్యూరిటీల తాత్కాలిక అవసరాలను తీర్చుకోవడానికి ఇది తోడ్పడుతుంది. స్వల్పకాలిక అమ్మకందార్లు తమ తమ బట్వాడా అవసరాలను లేదా అనుషంగిక అవసరాలను మార్కెట్ నుండి సెక్యూరిటీలను అప్పుగా తీసుకుని తీర్చుకోవడానికి వీలు కలుగుతుంది. అదే సమయంలో తమ పోర్ట్ ఫోలియోలో వ్యర్థంగా ఉన్న సెక్యూరిటీలను అప్పుగా ఇవ్వడం ద్వారా అప్పిచ్చే వారు లెండింగ్ ఫీజును సంపాదించవచ్చు.

### 3) నా అకౌంట్‌లో ఉన్న సెక్యూరిటీలను అప్పుగా ఇవ్వవచ్చా?

అవును. 'ఆమోదం పొందిన మధ్యవర్తి' (క్లియరింగ్ కార్పొరేషన్)తో 'భాగస్వామి'గా రిజిస్టర్ చేయించుకొన్న మీ స్టాక్ బ్రోకర్ ద్వారా మీరు మీ సెక్యూరిటీలను అప్పుగా ఇవ్వవచ్చు. మీరు మీ స్టాక్ బ్రోకరుతో ప్రామాణిక ఒప్పందం చేసుకోవాలి.

### 4) సెక్యూరిటీలను ఎంతకాలం కోసం అప్పుగా ఇవ్వవచ్చు లేదా అప్పుగా తీసుకోవచ్చు?

అప్పివ్వడం లేదా అప్పు తీసుకోవడం కాలపరిమితి 1 నుండి 12 నెలల మధ్య ఉండవచ్చు. అయితే అప్పు తీసుకున్నవారు, అప్పిచ్చిన వారు కాలపరిమితి కంటే ముందే తిరికి ఇచ్చేయవచ్చు లేదా రీకాల్ చేయవచ్చు.

### 5) ఏ సెక్యూరిటీనైనా అప్పివ్వడం, కొనడం కోసం ఉపయోగించవచ్చా?

వీలుకాదు. స్టాక్ ఎక్స్ఛేంజిలో 'ఫ్యూచర్స్ మరియు ఆప్షన్స్' విభాగంలో వ్యాపారానికి అందుబాటులో ఉన్న సెక్యూరిటీలను మాత్రమే ప్రస్తుతం అప్పుగా ఇవ్వవచ్చు, అప్పుగా తీసుకోవచ్చు. SLBS కోసం పనికివచ్చే సెక్యూరిటీల జాబితాను సంబంధిత ఆమోదం పొందిన మధ్యవర్తులు నిర్ణీతకాలంలో ప్రకటిస్తారు.

### 6) నా డిమాట్ అకౌంట్‌లో ఉన్న సెక్యూరిటీలను నేను ఏ విధంగా అప్పివ్వవచ్చు?

సెక్యూరిటీను అప్పుగా ఇచ్చే ఆర్డరును మీ బ్రోకరుకు తెలియజేయవచ్చు. మీ ఆర్డరును మీ బ్రోకరు స్టాక్ ఎక్స్ఛేంజి వేదికకు తెలియపరుస్తారు. ఆర్డరు

విజయవంతంగా అమలు అయిన తర్వాత పే-ఇన్ కోసం డెలివరీ సూచన స్లిప్‌ను మీ బ్రోకరుకు ఇవ్వాలి.

## 7) నేను అప్పు ఇచ్చిన సెక్యూరిటీలను నేను తిరిగి ఎలా పొందగలను?

సెక్యూరిటీలను అప్పుగా తీసుకున్న వ్యక్తి ఒప్పందంలో పేర్కొన్న కాలపరిమితి ముగిసిన వెంటనే లేదా ఇంకా ముందుగానే (ఆ సెక్యూరిటీకి సంబంధించి ఆమోదం పొందిన మధ్యవర్తి ఒప్పందాన్ని ముగించి వేయడాన్ని అంగీకరించినట్లయితే) సెక్యూరిటీలను తిరిగి ఇచ్చేస్తారు. తిరిగి ఇచ్చిన తరువాత మీ డిమాట్ అకౌంట్‌లోకి మీ బ్రోకరు ద్వారా గాని లేదా క్లియరింగ్ కార్పొరేషన్ నుండి నేరుగా గాని సెక్యూరిటీలు జమ అవుతాయి.

## 8) అప్పు ఇచ్చిన కాలవ్యవధిలో సెక్యూరిటీలపై వచ్చే కార్పొరేట్ లాభాలను నేను ఏ విధంగా పొందవచ్చు?

కార్పొరేట్ చర్యలకు లోబడిన సెక్యూరిటీలు కార్పొరేట్ చర్య రకాన్ని బట్టి ఒప్పందం ముందుగానే ముగియడం లేదా సర్దుబాటును బట్టి మారుతాయి. డివిడెండు, స్టాక్ - స్ప్లిట్‌లు తప్ప మిగతా కార్పొరేట్ చర్యల ఒప్పందాలు ఎక్స్-తేదీని ముందుగానే ముగుస్తాయి. డివిడెండు విషయంలో డివిడెండు మొత్తాన్ని క్లియరింగ్ కార్పొరేషన్ అప్పు తీసుకున్న వ్యక్తి నుంచి వసూలు చేసి అప్పిచ్చిన వారికి చెల్లిస్తుంది. స్టాక్ స్ప్లిట్ విషయంలో అప్పిచ్చినవారు, తీసుకున్న వారికి నైష్పత్తికంగా అప్పిచ్చిన వ్యక్తి స్థితిని సర్దుబాటు చేస్తారు. తీసుకున్న వారు రివర్స్ లెగ్ సెటిల్‌మెంట్ తేదీనాడు సవరించిన మొత్తాన్ని పొందుతారు.

### 9) నా తాత్కాలిక సెక్యూరిటీల అవసరాన్ని తీర్చడం కోసం నేను ఏ విధంగా అప్పు తీసుకోవచ్చు?

పేరు, కావలసిన సెక్యూరిటీల మొత్తం, కాలవ్యవధి వంటి వివరాలను పేర్కొంటూ మీ బ్రోకరుకు ఆర్డరు ఇవ్వవచ్చు. మీ బ్రోకరు మీ ఆర్డరును వినిమయ వేదికకు సమర్పిస్తాడు. పే-అవుట్‌ను పొందిన వెంటనే, మీ బ్రోకరు మీ డిమాట్ అకౌంట్‌లోకి సెక్యూరిటీలు జమ అయ్యేలా చూస్తాడు. కాల వ్యవధి ముగిసిన వెంటనే మీరు అప్పుగా తీసుకున్న సెక్యూరిటీలను తిరిగి ఇచ్చేయాలి. (లేదా మీకిష్టమైతే, ఆమోదం పొందిన మధ్యవర్తి అంగీకరిస్తే ముందుగానే తిరిగి ఇవ్వవచ్చు).

## డిమాట్ అకౌంట్‌కు పవర్ ఆఫ్ అటార్నీ ఉపయోగం

### 1) నా తరఫున నా డిమాట్ అకౌంట్‌ను ఇంకెవరైనా నిర్వహించవచ్చా?

అవును. అతను/ఆమెకు పవర్ ఆఫ్ అటార్నీ (POA) ని ఇవ్వడం ద్వారా మీ డిమాట్ అకౌంట్‌ను నిర్వహించడానికి ఎవరికైనా అధికారమివ్వవచ్చు. ఈ POAని మీ డి.పి.కి సమర్పించాలి. తద్వారా ఆ వ్యక్తి మీ తరఫున మీ అకౌంట్‌ను నిర్వహిస్తాడు. డిమాట్ అకౌంట్‌ను అకౌంట్ హోల్డరు(లు), POA హోల్డర్లు, ఇరువురూ నిర్వహించవచ్చు.

### 2) POA ని నా బ్రోకరు / డి.పి.కి ఇవ్వాల్సిన అవసరముందా?

లేదు. POA ఇవ్వడం ఆజ్ఞాబద్ధమేమీ కాదు. తన సేవలను అందివ్వడానికి దీనిని ఏ బ్రోకరు లేదా డి.పి. మిమ్మల్ని బలవంతపెట్టలేరు. అయితే మీ బ్రోకరు అందించే

ఆన్‌లైన్ ట్రేడింగ్ సౌకర్యాన్ని పొందాలనకొంటే, SEBI మార్గదర్శకాల ప్రకారం తనకు POA ఇవ్వమని మీ బ్రోకరు మిమ్మల్ని అడుగవచ్చు.

### 3) ఇంకొకరికి POA ఇవ్వదలచుకొన్నప్పుడు నేను ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?

మొదటిది, మీరు POA ఇవ్వవలసిన అవసరం పట్ల సంతృప్తి పొందాలి. మీ డి.పి.కి DIS సమర్పించడంలో ఏదైనా సమస్య ఎదుర్కొంటే, మీరు SPEED -e సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చు.

మీరు ఎవరికైనా POA ఇవ్వాలనుకుంటే ఉద్దేశించిన ప్రయోజనాలకు తగినంత మేరకే కావలసిన అధికారాలు ఇచ్చేటట్లు ముసాయిదా తయారు చేయండి. జనరల్ పవర్ ఆఫ్ ఆటర్నీ ఇవ్వకపోవడమే మంచిది. అంతేకాక SEBI మార్గదర్శకాల ప్రకారం స్టాక్ బ్రోకర్లకు ఇచ్చిన POA ని కేవలం క్లయింటు సూచనల ప్రకారం చేపట్టిన వాణిజ్యం ఫలితంగా ఏర్పడే సెటిల్‌మెంట్ బాధ్యతలను తీర్చడానికి మాత్రమే ఉపయోగించాలి.

### 4) నా బ్రోకరుకు POA ఇచ్చాను. అయితే దానిని నేను ఉపయోగించుకోదలుచుకోలేదు. మరి నేనేం చేయాలి?

మీ అభిప్రాయాన్ని మీ బ్రోకరుకు తెలియజేయడమే గాక, మీ బ్రోకరుకు ఇచ్చిన POA ను రద్దు చేసానని మీ డి.పి.కి అప్లికేషన్ ఇవ్వాలి. ఒకవేళ జాయింట్ అకౌంట్ అయితే అకౌంట్ హోల్డర్లు అందరూ ఆ అప్లికేషన్‌పై సంతకాలు చేయాలి.

## NSDL యొక్క ఈ-సేవలు

సాంకేతిక రంగంలో వస్తున్న అభివృద్ధికి అనుగుణంగా NSDL కూడా ఆన్‌లైన్‌లో మరిన్ని డిపాజిటరీ సేవలను అందివ్వడానికి నిరంతరం కృషి చేస్తున్నది. వీటిలో కొన్నింటిని ఇక్కడ వివరించాం.

### SPEED -e

SPEED -e (స్పీడ్‌ఈ అని పిలుస్తారు) అనేది NSDL అందిస్తున్న అంతర్జాల ఆధారిత సౌకర్యం. దీని వల్ల డిమాట్ అకౌంట్ హోల్డరు డెలివరీ, ప్లెడ్జ్, మ్యూచువల్ ఫండ్ రిడెంప్షన్ సంబంధించిన సూచనలను ఎలక్ట్రానిక్ రూపంలో ఇవ్వడానికి వీలవుతుంది. తద్వారా ఈ ప్రక్రియ వేగంగా, సురక్షితంగా, సమర్థవంతంగా తయారవుతుంది. ఈ సౌకర్యం కంప్యూటర్ (డెస్క్‌టాప్ / లాప్‌టాప్)లో లభ్యమవుతుంది. ఈ పాస్‌వర్డ్ యూజర్లు దీనిని మొబైల్ ఫోను ద్వారా కూడా పొందవచ్చు. తన డి.పి. ఈ సేవను అందిస్తూ ఉంటే డిమాట్ అకౌంట్ హోల్డరు దానిని ఉపయోగించుకోవచ్చు. ఈ సేవను అందిస్తున్న డి.పి.ల జాబితా https://nsdl.co.in/speede-dps.php. లో లభ్యమవుతుంది.

### 1) నేను SPEED -e సౌకర్యాన్ని ఎలా పొందవచ్చు?

ఈ ప్రయోజనం కోసం రిజిష్టరు చేసుకున్న డిమాట్ అకౌంట్ హోల్డర్లందరూ ఈ సౌకర్యాన్ని పొందవచ్చు. ఈ సౌకర్యం కోసం రిజిస్టరు చేసుకోవడంలో మీ డి.పి. మీకు తోడ్పడతారు. రిజిస్ట్రేషన్ అయిపోయిన తర్వాత, మీరు సూచనలను ఆన్‌లైన్‌లో ఇవ్వగలరు. ఆయా సూచనల అంతస్తును పర్యవేక్షించగలరు. మీ డి.పి.కి భౌతిక రూపంలో సూచనల స్లిప్‌లను నింపి, ఇవ్వవలసిన అవసరం లేదు. ఇంకా ఎక్కువ వివరాలకోసం, రిజిస్ట్రేషన్ కోసం https://eservices.nsdl.com/. ను దర్శించండి.

## 2) నేను SPEED -e ఉపయోగదారుడినైతే నాకిష్టమైన ఏ అకౌంట్‌కైనా సెక్యూరిటీలను బదిలీ చేయవచ్చా?

ఈ ప్రయోజనం కోసం రిజిష్టరు చేసుకున్న డిమాట్ అకౌంట్ హోల్డర్లందరూ ఈ SPEED-e వేదికలో సమర్పించే డెలివరీ సూచనలు మీరు ఎంపిక చేసుకొన్న సౌలభ్యాన్ని బట్టి మారుతూ ఉంటాయి. రెండు సౌలభ్యాలు అందుబాటులో ఉన్నాయి? ఇవి– పాస్‌వర్డ్ యూజర్ మరియు e–టోకెన్ యూజర్ పాస్‌వర్డ్ యూజర్ పాస్ వర్డ్ లాగ్–ఇన్‌తో తనకు ఇష్టమైన, ముందుగానే పేర్కొన్న బ్రోకర్ అకౌంట్లలో కేవలం ఆరు ఆకౌంట్లలో మాత్రమే సెక్యూరిటీలను బదిలీ చేయగలడు. e–టోకెన్ యూజర్ లాగ్ ఇన్ తో తనకిష్టమైన ఏ డీమ్యాట్ అకౌంట్లో నైనా e–టోకెన్ సహాయంతో సెక్యూరిటీలను బదిలీ చేయగలడు?

## 3) SPEED-e యొక్క e–టోకెన్ యూజర్లు పొందే లాభాలు ఇంకా ఏవైనా ఉన్నాయా?

SPEED-e యొక్క e–టోకెన్ యూజర్లు పొందే అదనపు లాభాలు ఇవి:

a) బహుళ అనుజ్ఞలనిచ్చే సౌకర్యం, అంటే జాయింట్ హెూల్డర్ లు సూచనలిచ్చే అధికారం పొందడం

b) మీ డిమాట అకౌంట్ ను [పూర్తిగా కానీ లేదా పాక్షికంగా కానీ] ఫ్రీజ్ చేయ వచ్చు. ఒకవేళ అకౌంట్ ను SPEED-e యూజర్ ఫ్రీజ్ [freeze] చేస్తే, దానిని SPEED -e యూజర్ మాత్రమే ఆన్ఫ్రీజ్ చేయగలరు. అంటే మీరు మీకు ఇష్టమైనప్పుడు, డెలివరీ సూచనను ఇచ్చి, సెక్యూరిటీలను బదిలీ చేసి, మీ అకౌంట్ ను లాక్ చేసి, తెరిగి మీకు అవసరమైనప్పుడు మాత్రమే ఆన్–లాక్ చేయవచ్చు. అంటే మీ అకౌంట్ పూర్తిగా మీ నియంత్రణలో ఉంటుంది.

## 4) SPEED-e యొక్క పాస్ వర్డ్ యూజర్ ప్రీ [pre-notified]–నోటిఫైడ్ బ్రోకర్ల [broker] అకౌంట్లను మార్చవచ్చా?

అవును. పాస్ వర్డ్ యూజర్లు సెక్యూరిటీలను బదిలీ చేయడాన్ని అంగీకరించిన ప్రీ–నోటిఫైడ్ బ్రోకర్ల అకౌంట్ లను డి.పి. కి తెలియ జేయడం ద్వారా మార్చవచ్చు. మీ డి.పి. అనుమతి పొందిన తరవాత ఈ మార్పులు అమలులోకి వస్తాయి.

## IDeAS

ఇంటర్నెట్ బేస్డ్ డీమ్యాట్ అకౌంట్ స్టేట్ మెంట్ తమ డీమ్యాట్ అకౌంట్ లో జరిగిన లావాదేవీలను డీమ్యాట్ అకౌంట్ హెూల్డర్ లు చూసుకోవడానికి వీలు కలిగించే ఒక అంతర్జాల ఆధారిత సౌకర్యం. సంబంధిత మూల్యాంకన తో బాటుగా అకౌంట్ బాలన్స్ ను చూసుకోవడానికి అకౌంట్ హెూల్డర్ కు అవకాశం లభిస్తుంది. గత 12 నెలల లో జరిగిన లావాదేవీల వివరాలను నెల వారీగా అకౌంట్ హెూల్డర్ లు చూసుకోవచ్చు /డౌన్లోడ్ చేసుకోవచ్చు. మీరు ఈ సౌకర్యాన్ని ఉపయోగించనట్లైతే దీని కోసం రిజిస్టర్ చేయమని మీ డి.పి. కి అభ్యర్థన పెట్టుకోవచ్చు లేదా మేరె ఆన్లైన్లో http://eservices.nsdl.comలో రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ సౌకర్యం అకౌంట్ హోల్డర్లకు ఉచితంగా లభిస్తుంది.

## NSDL మొబైల్ ఆప్

డీమ్యాట్ అకౌంట్ హెూల్డర్ లకు ఏంటో ఉపయోగకరమైన మొబైల్ అప్ ను అభివృద్ధి పరచింది. దీనిని మీరు గూగుల్ ప్లే స్టోర్ ఓర అప్ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ అప్ బాలన్స్ చూసుకోవడానికి, NSDL e- వోటింగ్ వ్యవస్థను ఒకే సైన్-ఇన్ లో ఉపయోగించడానికి ఉపయోగించవచ్చు. అకౌంట్ హెూల్డర్ లకు ఈ అప్ పూర్తిగా ఉచితం.

## e-వోటింగ్

NSDL ఎలక్ట్రానిక్ వోటింగ్ [e-వోటింగ్] వేదిక సమావేశ స్థలంలో భౌతికంగా హాజరవకుండానే ఆన్లైన్లో తమ వోటింగ్ హక్కులను ఉపయోగించుకోవడానికి ప్రతి షేర్ హెూల్డర్ కు అవకాశమిస్తుంది. SPPEED-e మరియు NSDLమొబైల్ అప్లతో కలిసి e-వోటింగ్ సమైక్యముగా పని చేస్తుంది. మరిన్ని వివరాలకు https://www.evoting.nsdl.com/. ను సందర్శించవచ్చు.

## NSDL యొక్క ఇతర ఉపయోగకరమైన సేవలు

### NSDL కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్ మెంట్

ప్రతి డీమ్యాట్ అకౌంట్ హోల్డర్‌కు ఆటను/ఆమె డీమ్యాట్ అకౌంట్ [T] మరియు మ్యూచ్యువల్ ఫండ్ల పెట్టుబడి వివరాలను అకౌంట్ స్టేట్ మెంట్ రూపంలో NSDL కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ [CAS] అందజేస్తుంది. మొదటి హోల్డర్ యొక్క PAN ఆధారంగా హోల్డింగ్స్ మొత్తాన్ని లెక్కిస్తారు.

a) ఈ స్టేట్‌మెంట్‌ను ప్రతి నెలా, ఆ నెలలో ఏవైనా లావాదేవీలు జరిగినట్లయితే, పంపుతారు. మీరు మీ డి.పి.కి మీ మెయిల్ ఐ డి మరియు మీ సమ్మతిని ఇచ్చినట్లయితే మీ e -మెయిల్ కు స్టేట్మెంట్ పంపుతారు.

b) స్టేట్‌మెంట్‌లో మీ పెట్టుబడి లోని ప్రతి అంశం ధర, మొత్తం పోర్ట్ ఫోలియో విలువ, ఒక నిర్ణీత కాలంలో పోర్ట్ ఫోలియో విలువ వచ్చిన మార్పులను సూచించే గ్రాఫ్ ఉంటాయి.

c) మీ KYC అధునాతనంగా ఉందా, లేదా, మీ మ్యూచువల్ ఫండ్ ఫోలియోలో పేర్కొన్న ఇ-మెయిల్ ఇ డి, మొబైల్ నెంబర్ వంటి ఇతర వివరాలు కూడా దీనిలో పేర్కొంటారు. మీకు ఏదైనా తేడా కనపడినా లేదా మీకు ఏదైనా కొత్త అప్ డేట్ కావాలన్న మీ మ్యూచువల్ ఫండ్ కంపెనీ ని లేదా దాని రిజిస్ట్రార్ ను సంప్రదించవచ్చు.

d) మీకు స్టేట్‌మెంట్ అందకపోయినా, లేదా స్టేట్ మెంట్ లో ఏవైనా తేడాలున్నా వెంటనే మీ డి.పి. ని సంప్రదించండి లేదా NSDL-CASfeedback @nsdl.co.in కి e-మెయిల్ చేయండి.

మీరు మీ స్టేట్‌మెంట్‌ల కాల వ్యవధిని , మీ డీమ్యాట్ అకౌంట్లు, మ్యూచువల్ నిధుల పోర్ట్ ఫోలియోలలో మీ పెట్టుబడి యొక్క క్లోజింగ్ బాలన్స్‌ను సరి చూసుకోవాలి.

NSDL ఆన్‌లైన్ సౌకర్యాన్ని http://nsdlcas.nsdl.comలో అభివృద్ధి చేసింది.

డిమాట్ అకౌంట్‌దారులు నేరుగా NSDL కు తమ ఇ-మెయిల్ ఐడిని ఇవ్వడానికి, NSDL నుంచి నేరుగా ఇ-మెయిల్ ద్వారా CAS ను (e-CAS) పొందడానికి దీనివల్ల సులువవుతుంది. e-CAS ను పొందడానికి ఇ-మెయిల్ ఐడిని మార్చడానికి కూడా ఈ సౌకర్యాన్ని ఉపయోగించవచ్చు.

## SMS అలర్ట్ సౌకర్యం

### 1) SMS అలర్ట్ సౌకర్యం అంటే ఏమిటి?

డిమాట్ అకౌంట్ హోల్డర్లు తమ అకౌంట్‌లో జరిగే ముఖ్యమైన లావాదేవీలను పర్యవేక్షించుకోవడానికి, వారు తమ డిమాట్ అకౌంట్‌లో రిజిస్టరు చేసిన మొబైల్ నంబరుకు SMS అలర్ట్‌లు పంపించడం ద్వారా NSDL తోడ్పడుతుంది. ఈ అరల్ట్‌లను NSDL నేరుగా పంపుతుంది కనుక డిమాట్ అకౌంట్ యొక్క వాస్తవ స్థితిని తెలియజేస్తాయి. డిమాట్ అకౌంట్ హెూర్డర్లకు ఈ సౌకర్యం ఉచితంగా లభిస్తుంది.

### 2) SMS అలర్ట్ సౌకర్యం కోసం నేను రిజిస్టర్ చేసుకోవడం ఎలా?

మీరు ఈ సౌకర్యాన్ని ఉపయోగించనట్లయితే, మీ మొబైల్ నంబర్‌ను పేర్కొంటూ మీ డి.పి.కి లిఖిత అభ్యర్థనను ఇవ్వడం ద్వారా మీరు రిజిస్టర్ చేసుకోవచ్చు. మీ మొబైల్ నంబర్ విజయవంతంగా రికార్డవగానే, మీ డి.పి. డిపాజిటరీ వ్యవస్థలో SMS అలర్ట్ ఆప్షన్‌ను SMS అలర్ట్స్‌ను పొందడానికి SMS ఫ్లాగ్‌ను సమర్థవంతంగా చేయగానే మీకు SMS అలర్ట్‌లు రావడం ప్రారంభమవుతుంది. డి.పి. వద్ద మొబైల్ నంబర్ రిజిస్టర్ చేసినప్పటికీ ఈ సౌకర్యాన్ని పొందడం ఇష్టపడని వారు తమ డి.పి.కి SMS ఫ్లాగ్‌ను అసమర్థం చేయమని తెలియజేయవచ్చు. అయితే ఇటువంటి అకౌంట్‌లు పవర్ ఆఫ్ అటార్నీ చేత నిర్వహింపబడినవి కాకూడదు. బేసిక్ సర్వీస్ డిమాట్ అకౌంట్‌లు కాకూడదు.

## 3) ఏయే లావాదేవీలకు SMS అలర్ట్‌లు పంపుతారు?

ఈ విషయాలకు సంబంధించిన SMSలను నేరుగా NSDL నుంచి మీరు పొందుతారు.

ఎ) అన్ని డెబిట్ బదిలీలు

బి) IPO, సబ్-డివిజన్‌ల క్రెడిట్‌లు, బోనస్

సి) విఫలమైన సూచనలు

డి) వోవర్ డ్యూ సూచనలు

ఇ) మొబైల్ నంబరులో మార్పు

ఎఫ్) చిరునామా మార్పు

జి) మ్యూచువల్ ఫండ్ యూనిట్ల డెబిట్

ఎచ్) పవర్ ఆఫ్ అటార్నీ యొక్క రిజిస్ట్రేషన్, డి-రిజిస్ట్రేషన్

ఐ) నామినీ పేరును సవరించడం, కాన్సిల్ చేయడం, తొలగించడం

జె) ప్లెడ్జ్ ప్రారంభం, అంగీకారం, ఆమంత్రణ (ప్లెడ్జర్‌కు)

కె) టెండర్ ఆఫర్ సూచన మేరకు షేర్ల బ్లాకింగ్ మరియు డెబిట్.

చిరునామా మార్పు, డిపాజిటరీ వ్యవస్థలో పవర్ ఆఫ్ అటార్నీ యొక్క రిజిస్ట్రేషన్ మరియు డి-రిజిస్ట్రేషన్ విషయాలకు సంబంధించి SMS అలర్ట్‌లను అకౌంట్ హోల్డర్ ఈ సౌకర్యాన్ని అంగీకరించినా, అంగీకరించకపోయినా అతని రిజిష్టరయిన మొబైల్ ఫోన్‌కు పంపుతారు.

## 4) SMS అలర్ట్ సౌకర్యం కోసం నేనెందుకు రిజిష్టర్ చేసుకోవాలి?

డిమాట్ అకౌంట్‌లో జరిగే ముఖ్యమైన లావాదేవీలకు సంబంధించిన సందేశాలను NSDL నేరుగా రిజిష్టరయిన మొబైల్ నంబర్‌కు పంపుతుంది. డిమాట్ అకౌంట్‌ను సంరక్షించుకోవడానికి ఇది ఒక ప్రభావవంతమైన పర్యవేక్షణా పద్ధతి.

### 5) ఈ సౌకర్యాన్ని పొందడానికి ఛార్జీలు ఏ విధంగా ఉంటాయి?

అకౌంట్ హోల్డరుకు ఈ సేవలను అందించినందుకు డి.పి. వద్ద నుండి NSDL ఏ విధమైన ఛార్జీలను వసూలు చేయదు.

### 6) డిమాట్ అకౌంట్‌ను తెరిచినప్పుడు డి.ప్.కి నా మొబైల్ నెంబర్ ఇచ్చాను. ఈ సౌకర్యం కోసం నేను తెరిగి రిజిస్టర్ చేసుకోవాలా?

మీకు SMS జాగ్రత్తలు రానట్లైతే మీరు మరొక సారి మీ డి.పి. కి SMS ALERT FLAG ను డిపాజిటరీ వ్యవస్థలో ఏర్పరచమని అభ్యర్ధన ను ఇవ్వాలి. కేవలం మొబైల్ నెంబర్ మాత్రమే ఇవ్వడం సరిపోదు.

### 7. నా మొబైల్ నెంబర్ మారితే నేను ఎం చెయ్యాలి?

మీ మొబైల్ నెంబర్ మారితే మీ కొత్త మొబైల్ నెంబర్‌ను మీ డి.పి.కి లిఖిత పూర్వకంగా ఇవ్వాలి. ఈ మార్పు డిపాజిటరీ వ్యవస్థలో ఏర్పడిన వెంటనే మీకు మీ పాత, కొత్త మొబైల్ నెంబర్‌లకు మీరు మొబైల్ నెంబర్‌ను మారదలచుకొన్నారా లేదా అదే మొబైల్ నెంబర్‌తో సర్వీస్ ప్రొవైడర్‌ను మార్చదలచుకొన్నరా అనే అంశానికి సంబంధించిన సందేశం వస్తుంది.

### 8. జాగ్రత్త సౌకర్యం కోసం రిజిస్టర్ చేసుకోవడం తప్పని సరా?

కాదు. కేవలం బేసిక్ సర్వీస్ డీమ్యాట్ అకౌంట్ గల వ్యక్తిగత అకౌంట్ హోల్డర్ లకు, పవర్ అఫ్ అటార్నీ ద్వారా అకౌంట్ ను ఆపరేట్ చేస్తున్నవారికి తప్ప మిగతా వారికి తప్పని సరి కాదు. మీకు జాగ్రత్తలను డిపాజిటరీ నేరుగా పంపుతుంది. కనుక మీరు ముఖ్య మైన లావాదేవీలను స్వయంగా పర్యవేక్షించుకొనే కావలిస్తే తగిన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

## డిమాట్ అకౌంట్ లో మ్యూచువల్ ఫండ్లను పెట్టడం

ఏ అసెట్ management కంపెనీ ఇష్యూ చేసిన మ్యూచువల్ ఫండ్లను ఇతర సెక్యూరిటీల వలెనె డిమాట్ అకౌంట్‌లో పెట్టవచ్చు. దేనివల్ల ఒకే చోట మీ పెట్టుబడులన్నింటిని పర్య వేక్షించడానికి వీలవుతుంది. డిమాట్ అకౌంట్ హోల్డర్లు NFO/SIP కోసం అప్లై చేసుకొనే తమ డీమ్యాట్ అకౌంట్‌లోకి నేరుగా జమ అయ్యేలా చూసుకోవచ్చు.

### 1. మ్యూచువల్ ఫండ్లను డిమాట్ రూపంలోకి (స్టేట్‌మెంట్ అఫ్ అకౌంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తూ) మార్చడం అంటే అర్థమేమి?

మీకు భౌతిక రూపంలో మ్యూచువల్ ఫండ్లు ఉంటె మీరు వాటిని డిమాట్ రూపం లోకి మార్చుకోవలెనంటే నిర్దేశిత ఫారం లో మీ డి.పి.కి అభ్యర్థన ను ఇవ్వాలి. దీనిని మ్యూచువల్ ఫండ్ యూనిట్‌లను డిమాట్ రూపం లోకి మార్చడం అంటారు.

### 2. నాకు డిమాట్ అకౌంట్ లేకపోతే నేనేమి చేయాలి?

మీకు డిమాట్ అకౌంట్ లేకపోయినా మీ మ్యూచువల ఫండ్ పెట్టుబడులను డిమాట్ రూపం లోకి మార్చుకోదలచుకొంటే , మీరు ఏదైనా NSDL డి.పి. లో డిమాట్ అకౌంట్ తెరవాలీ.

### 3. డిమాట్ రూపంలో మ్యూచువల్ ఫండ్లను పెట్టడం వాళ్ళ లాభాలేవి?

మ్యూచువల్ ఫండ్లతో సహా వివిధ సెక్యూరిటీల్లో మీ పెట్టుబడులను పేర్కొంటూ ఒకే కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ మీకు లభిస్తుంది. మీరు మ్యూచువల్ ఫండ్ కంపెనీలనుండి వేర్వేరు స్టేట్‌మెంట్లను చూడవలసిన అవసరం ఉండదు.

బి) మీ డిమాట్ అకౌంట్ లో రిజిస్టర్ ఐన అడ్రస్‌లోని మార్పులు సంబంధిత ఇష్యూ చేసిన కంపెనీలు, మ్యూచువల్ ఫండ్ కంపెనీలు/ రెజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్‌ల వద్ద నమోదు అవుతుంది. విడివిడిగా వీరందరితో సంప్రదించవలసిన అవసరం ఉండదు.

సి) IDeas , NSDL మొబైల్ అప్ వంటి సౌకర్యాలను ఉపయోగిన్చుకోనే మీరు మీ లావాదేవీలను, హోల్డింగ్‌లను చాలా వేగంగా, సమర్థవంతంగా పర్యవేక్షించుకోగలరు.

డి) మీ డిమాట్ అకౌంట్‌లో డెబిట్ అయిన మ్యూచువల్ ఫండ్లకు సంబంధించిన SMS జాగ్రత్తలను మీరు అందుకొంటారు.

ఇ) SPEED-e సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా మీరు మ్యూచువల్ ఫండ్ యూనిట్‌ల ఆన్‌లైన్ రెడెంప్షన్ సౌకర్యాన్ని పొందవచ్చు.

## 4. (స్టేట్‌మెంట్ అఫ్ అకౌంట్ ప్రాతినిధ్యం వహించే) మ్యూచువల్ ఫండ్ యూనిట్‌లను డిమాట్ రూపంలోకి మార్చాలంటే కార్యసరళి ఏమిటి?

మీరు సరిగా నింపిన కన్వర్షన్ రిక్వెస్ట్ ఫారంను స్టేట్‌మెంట్ అఫ్ అకౌంట్‌తో సహా మీ డి.పి.కి ఇవ్వాలి. కావాలసిన పరీక్షల తరవాత, మీ డి.పి. మీ అభ్యర్థన ను సంబంధిత AMC/ దాని రెజిస్ట్రార్కు పంపుతారు. AMC/ రిజిస్ట్రార్ అనుమతించిన తరవాత మీ మ్యూచువల్ ఫండ్ యూనిట్‌లు మీ డిమాట్ అకౌంట్‌లో జమ అవుతాయి.

## 5. నాన్ రెసిడెంట్ ఇండియన్స్ (NRI)లు NRI స్టేటస్‌లో ఉన్న మ్యూచువల్ ఫండ్ యూనిట్లను డిమాట్ రూపంలోకి మార్చవచ్చా?

అవును. అయితే డిమాట్ అకౌంట్ NRI స్టేటస్‌లో తెరవబడి ఉండాలి.

## 6. స్టాక్ ఎక్స్ఛేంజి వేదిక నుండి నేను మ్యూచువల ఫండ్లను ఏ విధంగా కొనవచ్చు?

మీ స్టాక్ బ్రోకర్‌కు కావలసిన ద్రవ్యంతో సహా సబ్‌స్క్రిప్షన్ ఆర్డర్ ను ఇవ్వాలి. మీ

బ్రోకర్ మీ అభ్యర్థనను స్టాక్ ఎక్స్ఛేంజి వేదికకు సమర్పిస్తాడు. పే అవుట్ డే నాడు AMC/ రిజిస్ట్రార్ నుండి యూనిట్ లు రాగానే మీ బ్రోకర్ / క్లియరింగ్ కార్పొరేషన్ కావలసిననాన్ని మ్యూచవల్ ఫండ్ లను మీ డిమాట్ అకౌంట్ లోకి జమ చేస్తారు.

## 7. నా డిమాట్ అకౌంట్‌లో ఉన్న మ్యూచువల్ ఫైండ్ యూనిట్‌లను నేను ఏ విధంగా రిడీమ్ చేసుకోవాలి?

మీ డి.పి. లేదా స్టాక్ బ్రోకర్ ద్వారా మీ డిమాట్ రూపం లోఉన్న మ్యూచువల్ ఫండ్లను రిడీమ్ చేసుకోవచ్చు. SPEED-e యూజర్లు ఆన్లైన్ లో కూడా రెడెంప్షన్ కోసం అప్లైచేసుకోవచ్చు.

## 8. డిమాట్ రూపంలో ఉన్న నీ మ్యూచువల్ ఫండ్లను డి.పి ద్వారా రిడీమ్ చేసుకోవడానికి కార్య సరళి ఏమిటి?

మీ డి.పి.కి సరిగా నింపిన రిడెంప్షన్ ఫారం (RF) ని సబ్మిట్ చేయాలి. తగిన పరీక్షల తరవాత, మీ డి.పి. మీ అభ్యర్థనను సంబంధిత AMC/రిజిస్ట్రార్‌కు పంపుతారు. కావలసిన ధృవీకరణల తరవాత రిడెంప్షన్ మొత్తాన్ని మీరు లింక్ చేసిన బంకకౌంట్‌కి నేరుగా AMC/రిజిస్ట్రార్ చెల్లిస్తారు. మీ డి.పికి మొత్తం యూనిట్ల కోసం గాని, లేదా కొన్ని యూనిట్ల కోసం గాని రిడెంప్షన్ అభ్యర్థన ను ఇవ్వవచ్చు.

## 9. స్టాక్ బ్రోకర్ ద్వారా డిమాట్ అకౌంట్‌లో ఉన్న మ్యూచువలల్ ఫండ్ యూనిట్‌లను రిడీమ్ చేయడానికి కార్యసరళి ఏమిటి?

మీ స్టాక్ బ్రోకర్‌కు రిడెంప్షన్ ఆర్డర్ ఇవ్వాలి. దీనిటి బాటు NSE క్లియరింగ్ లిమిటెడ్ / ఇండియన్ క్లియరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌లలోని సి.ఎం. పూల్ అకౌంట్‌లోకి మ్యూచువల్ ఫండ్ యూనిట్ లను బదిలీ చేయమని మీ డి.పి.కి డెలివరీ సూచన స్లిప్‌ను సమర్పించాలి.

### 10. నేను ఒక డిమాట్ అకౌంట్ నుండి మరొక డిమాట్ అకౌంట్‌లో మ్యూచువల్ ఫండ్లను బదిలీ చేసుకోవచ్చా?

అవును. మీరు మ్యూచువల్ ఫండ్ యూనిట్‌లను (ఒకే డి.ప్. వాడా గల యూనిట్ లు లేదా వివిధ డి.పి.ల వద్ద గల యూనిట్‌లు) ఒక డిమాట్ అకౌంట్ నుండి మీకిష్టమైన మరొక డిమాట్ అకౌంట్‌లోకి బదిలీ చేసుకోవచ్చు. అయితే, ఏదైనా కారణం వాళ్ళ లాక్-ఇన్- స్టేటుస్‌లో ఉన్న మ్యూచువల్ ఫండ్‌లను బదిలీ చేయలేరు.

## డిమాట్ అకౌంట్ లో మార్పులు/ అధునాతనం చేయడం

డిమాట్ అకౌంట్ తెరచిన తరవాత, అకౌంట్ తెరిచినప్పుడు ఇచ్చ్చిన సమాచారంలో మార్పులు ఏర్పడవచ్చు. ఉదాహరణకు-

ఆ) అకౌంట్ హోల్డర్ పేరు

బి) అకౌంట్ హెూల్డర్ చిరునామా

సి) బ్యాంకు అకౌంట్ వివరాలు

డి) నామినీ లేదా పవర్ అఫ్ అటార్నీ హెూల్డర్

ఇ) అకౌంట్ హెూల్డర్ సంతకం

ఎఫ్) ఈమెయిల్ ఐ.డి.

జి) టెలిఫోన్ /మొబైల్ నెంబర్

ఇటువంటి సందర్భాలలో మారిన సమాచారాన్ని అకౌంట్ హోల్డర్ డి.పి.కి ఇవ్వవలసి ఉంటుంది. తద్వారా డిపాజిటరీ రికార్డు అధునాతన మవుతుంది, ఏ ఆటంకం లేకుండా సేవలు అందుతాయి. అకౌంట్ హెూల్డర్ లిఖిత పూర్వకంగా, సంతకం చేసిన అభ్యర్థనను కావలసిన డాక్యుమెంట్లతో సహా డి.ప్. కి ఇవ్వాలి.

### 1) అకౌంట్‌ను తెరచిన తరవాత అకౌంట్ హోల్డర్ పేరు ను మార్చవచ్చా?

అవును. డిమాట్ అకౌంట్ తెరచిన తరవాత అకౌంట్ హోల్డర్ పేరు మార్చుకోవచ్చు. మార్పు తీరు ను బట్టి లిఖిత పూర్వక అభ్యర్థన తో బాటు పెట్టవలసిన డాక్యుమెంట్లు మారుతాయి. డి.పి. చేసిన డేటా ఎంట్రీలో తప్పు ఫలితంగా మార్పు అవసరమైతే సంబంధిత అకౌట్ హోల్డర్ అభ్యర్థన మేరకు లేదా డి.పి. స్వంతంగా అకౌంట్ హోల్డర్‌ను ఏ డోసియుమెంట్ అడగకుండానే మార్చవచ్చు.

ఎ) చిన్న మార్పు విషాయంలో (స్పెల్లింగ్‌లో దిద్దుబాటు, లేదా సంక్షిప్త నామం లేదా పూర్తి పేరులో మార్పు విషయంలో) PAN కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్, ఓటర్ గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, NREGA కార్డు, వంటి గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి సెల్ఫ్–అట్టేస్ట్ చేసి ఇవ్వవలసి ఉంటుంది. అకౌంట్ హోల్డర్ పేరులో మార్పుకు కారణం వివాహం, విడాకులు, న్యాయస్థానం ఉత్తరువు వంటివి కావని ఒక ధృవీకరణ ఇవ్వవలసి ఉంటుంది. ఒకవేళ వ్యక్తి తన పేరును న్యూమరాలజీ, ప్రకారం మార్చుకోనేట్ దానిని పేరులో దిద్దుబాటుగా కాక పేరులో మార్పుగా పరిగణిస్తారు.

బి) ఇతర పేరులో మార్పు లేదా పేరులో దిద్దుబాటు సందర్భాలలో ఈ డాక్యుమెంట్‌లు అవసరం.

| వివాహం ఫలితంగా పేరులో మార్పు | వివాహం కాకుండా ఇతర కారణాల వల్ల పేరులో మార్పు |
|---|---|
| వివాహ ప్రమాణ పత్రం లేదా భర్త పేరును సూచించే పాస్‌పోర్ట్ లేదా పేరమార్పును ప్రకటించిన ఆధికారిక గెజిట్ | పేరు మార్పు ఆధికారిక గెజిట్‌లో ప్రకటన |

కర్ణాటక, పంజాబ్ రాష్ట్రాలలో ఆధికారిక గెజిట్‌లో పేరు మార్పు ప్రకటన అందుబాటులో ఉండదు కాబట్టి ఈ డాక్యుమెంట్ లను ఇవ్వాలి.

ఎ) నోటరీ పబ్లిక్ లేదా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ /ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద పేరు మార్పు కు కారణం, పూర్తి చిరునామా ఇస్తూ ప్రమాణం చేసి ఇచ్చిన అఫిడవిట్.

బి) ఒక స్థానిక వార్త పత్రిక, ఒక జాతీయ వార్తా పత్రికలలో పేపర్ ప్రకటన.

సి) మారిన పేరుతో ఐడెంటిటీ రుజువు, చిరునామా రుజువు.

అకౌంట్ హోల్డర్‌పై డాక్యుమెంట్‌ల సెల్ఫ్-అట్టేస్టేడ్ కాపీతో బాటు నిర్ధారణ కోసం ఒరిజినల్ documentలను సమర్పించాలి.

## 2. డిమాట్ అకౌంట్‌లో రిజిస్టర్ అయిన నా బ్యాంకు అకౌంట్ వివరాలను మార్చవచ్చా?

అవును. ఏ సమయంలోనైనా మీ డిమాట్ అకౌంటు రిజిస్టర్ అయిన మీ బ్యాంకు అకౌంట్ వివరాలను మీ డి.పి.కి లిఖిత పూర్వక అభ్యర్థన ను ఇచ్చి మార్చవచ్చు. మీ కొత్త బాన్‌అకౌంట్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా ఇవ్వాలి. ఉదాహరణకు, పాస్ బుక్ ప్రతి, లేదా అకౌట్న్ స్టేట్‌మెంట్, లేదా క్యాన్సిల్ చేసిన చెక్కు, (దీనిపై మీ పేరు, బ్యాంకు అకౌంట్ నెంబర్, బ్యాంకు పేరు, MICR కోడు, IFSC కోడు ఉండాలి)

### 3) నా చిరునామా మారితే ఏం చేయాలి? ప్రతి కంపెనీకి వేరువేరుగా రాయాలా?

మీ చిరునామా మారితే మీ కొత్త చిరునామాను మీ డి.పై.కి ఎట్లపండి. డిపాజిటరీ వ్యవస్థలో మీ డి.పి. మీ కొత్త చిరునామాను నమోదు చేసినప్పుడు మీకు షేర్లు/ యూనిట్లు గల కంపెనీల కన్నిటికి  దానంతట అదే చేరుతుంది.

### 4) మా డి.పి. వద్ద నా చిరునామాను ఎలా మార్చుకోవాలి?

మీ డి.పై. కి లిఖిత అభ్యర్థన ఇవ్వడం ద్వారా డిపాజిటరీ వ్యవస్థలో మీ చిరునామాను మార్చుకోవచ్చు. ఒకవేళ జాయింట్ అకౌంట్ ఐతే ఈ అభ్యర్థన పై అందరు అకౌంట్ హెూల్డర్‌లు సంతకం చేయాలి. ఈ అభ్యర్థన తో బాటు ఈ డాక్యుమెంట్ లను ఇవ్వాలి

ఎ) డిమాట్ అకౌంట్ యొక్క లేటెస్ట్ ట్రాన్సాక్షన్ స్టేట్‌మెంట్ (క్లయింట్ డి.పి. వద్దకు స్వయంగా వెడితే అవసరం లేదు)

బి) PAN కార్డు, పాస్‌పోర్ట్, ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, NREGA కార్డులో ఏదైనా ఒక ఐడెంటిటీ రుజువు యొక్క స్వయం నిర్ధారిత ప్రతి.

సి) కొత్త చిరునామా రుజువుగా పాస్‌పోర్ట్, ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లలో ఏదైనా ఒక స్వయం నిర్ధారిత ప్రతి.

మీ డి.పి. మిమ్మల్ని నిర్ధారణ కోసం ఒరిజినల్ డాక్యుమెంట్ చూపమని అడగవచ్చు. మీరు గాని, లేదా మీ ప్రతినిధి గాని మరొక్క సారి భాగస్వామి అధికారుల ఎదురుగా అప్లికేషన్‌పై సంతకం చేయాలి. డిపాజిటరీ వ్యవస్థలో చిరునామా మార్పు కోసం అప్లికేషన్ పరిశీలన అయిపోయిన తరవాత డి.పి. తెలియజేయడంతో బాటు అకౌంట్ హోల్డర్‌కు NSDL ఈ అప్‌డేట్ సమాచారాన్ని ఈ-మెయిల్ ద్వారా పంపిస్తుంది.

## డిమాట్ అకౌంట్ లో కార్పొరేట్ లాభాలు పొందడం

### 1) రికార్డ్ తేదీ యొక్క ప్రాముఖ్యత ఏమి?

ఏ రకమైన కార్పొరేట్ లాభం షేర్ హోల్డర్ లకు అందజేయడానికి కంపెనీ నిర్ణయించిన కట్ ఆఫ్ తేదీని రికార్డ్ తేదీ అంటారు. 'రికార్డ్ తేది' నాడు కంపెని షేర్ హోల్డర్ల జాబితాలో మీ పేరు ఉంటె మీరు ప్రకటించిన లాభాలు పొందగలరు. అందుకే రికార్డ్ తేదీ కంటే ముందు మీ బ్రోకర్ మీరు కొన్న సెక్యూరిటీలను మీ అకౌంట్ లోకి బదిలీ చేయడం చాలా అవసరం.

### 2) డివిడెండ్/వడ్డీ/లేదా ఇతర ద్రవ్య హక్కులను నేను ఏ విధంగా పొందవచ్చు?

రికార్డ్ తేదీనాడు సంబంధిత కంపెని లబ్దిదారులైన హోల్డర్ల వివరాలను NSDL నుండి తీసుకొంటుంది. కంపెని నేరుగా మీ డిమాట్ అకౌంట్‌తో జత చేసిన మీ బ్యాంకు అకౌంట్ లోకి మీకు రావలసిన మొత్తాన్ని జమ చేస్తుంది.

### 3) డిమాట్ రూపంలో నా షేర్లు ఉన్నప్పుడు బోనస్ షేర్ లను పొందడం ఎలా?

రికార్డ్ తేదీనాడు సంబంధిత కంపెని లబ్దిదారులైన హోల్డర్ల వివరాలను , వారి హోల్డింగ్లను NSDL నుండి తీసుకొంటుంది. మీకు హక్కుగా లభించే షేర్లను కంపెని/దాని ఆర్.టి. ఏ. మీ డిమాట్ అకౌంట్ లోకి జమ చేస్తారు.

### 4) నా డిమాట్ అకౌంట్ లో జమ చేసిన బోనస్/ హక్కుల మొత్తం సరైనదా, కాదా అని చూసుకోవడం ఎలా?

ఇష్యూ చేసిన కంపెని / దాని ఆర్.టి.ఏ. బోనస్/ హక్కులను పొందడానికి కేటాయింపు సలహాను ఇస్తుంది. మీరు పొందిన డిమాట్ అకౌంట్ స్టేట్మెంట్లో దీనిని చూడవచ్చు. అకౌంట్ స్టేట్‌మెంట్, సలహాలో పేర్కొన్న సంఖ్య ఒకటే అయ్యి ఉండాలి.

# NSDL సేవల చార్జీలు

## 1) అకౌంట్ తెరవడం, ఇతర డిపాజిటరీ లావాదేవీల చార్జీలు ఏ విధంగా ఉంటాయి?

NSDL డిమాట్ అకౌంట్ హోల్డర్లనుండి చార్జీలు తీసుకోదు. డి.పి. లనుండి చార్జీలు తీసుకొంటుంది. NSDL తన డి.పి. లకు వేసే చార్జీలు ముందుగానే నిర్ణయమై ఉంటాయి. డి.పి. లకు చెల్లించాల్సిన NSDL చార్జీల పూర్తి వివరాలను http://nsdl.co.in/joining/fee-payableby-depositary-participants.php. చూడవచ్చు.

డి. పి. క్లయింట్‌లకు అందించే సేవలకు చార్జీలు వేస్తారు. వివిధ సేవలకు డి.పి. వేసే చార్జీలను మీరు అకౌంట్ తెరచినప్పుడు మీకిచ్చిన 'టారిఫ్ షీట్'లో పేర్కొంటారు. మీరు ఈ షీట్ ప్రతి ని భవిష్యత్ అవసరాలకోసం భద్రపరచుకోవాలి. ఒకవేళ మీ డి.పి. అవసరమనుకొంటే 30 రోజుల నోటీసు ఇచ్చి చార్జీలను మార్చవచ్చు.

## మీ డిమాట్ అకౌంట్‌ను జాగ్రత్తగా చూసుకోవడం

### 1) DIS పై ఎగ్జిక్యూషన్ తేదీని పేర్కొనపోవడం సబబేనా?

కాదు. ఎగ్జిక్యూటివ్ తేదీని పేర్కొనకుండా డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్పులను (DIS) మీ డి.పి.కి ఇవ్వకూడదు. మీరు పేర్కొన్న సెక్యూరిటీ, ఎంత మొత్తంలో, ఏ తేదీన మీ అకౌంట్ నుంచి డెబిట్ చేయవచ్చనే తేదీని పేర్కొనాలి. మార్కెట్ సూచన ప్రకారం పే-ఇన్ తేదీ కంటే ముందుగా ఈ తేదీ ఉండాలి. ఆఫ్- మార్కెట్ బదిలీల విషయంలో మీకిష్టమైన భవిష్యత్తు తేదీ కావచ్చు.

### 2) ప్రతి ఒప్పందం తర్వాత నా అకౌంట్‌ను డి.పి. అధునాతన పరుస్తున్నారా, లేదా అనే విషయాన్ని ఎట్లా తెలుసుకోవాలి?

మీ అకౌంట్‌లో జరిగే లావాదేవీలను మీరే పర్యవేక్షించడానికి వీలుగా మీ ఒప్పందాలు, బాలెన్స్‌లను తెలిపే అకౌంట్ స్టేట్‌మెంట్ మీకు లభ్యమవుతుంది. మీరు SMS జాగ్రత్తలు, IDeAS మరియు మొబైల్ ఆప్‌ల వంటి సౌకర్యాలను ఉపయోగించి కూడా పర్యవేక్షించవచ్చు.

### 3) నా డిమాట్ అకౌంట్ స్టేట్‌మెంట్ ఎన్నాళ్లకు వస్తుంది?

ఇవ్వబడిన నెలలో (నాలుగు నెలలలో) లావాదేవీలున్నట్లయితే ప్రతి నెల (BSDA హోల్డర్లకు నాలుగు నెలలకు ఒకసారి) మీ కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్‌ను NSDL మీకు అందజేస్తుంది. ఒకవేళ అకౌంట్‌లో లావాదేవీలు లేకున్నా, లేదా ఆ సంవత్సరంలో బాలెన్సు శూన్యమయినా, ఆయా క్లయింట్లకు సంవత్సరానికి ఒకసారి స్టేట్‌మెంట్‌ను పంపిస్తారు.

### 4) నా అకౌంట్ స్టేట్‌మెంట్‌లో ఏదైనా వ్యత్యాసం ఉంటే నేనేం చేయాలి?

మీ అకౌంట్ స్టేట్‌మెంట్‌లో ఏవైనా వ్యత్యాసాలుంటే, వెంటనే డి.పి.ని సంప్రదించాలి. ఒకవేళ డి.పి. స్థాయిలో వ్యత్యాసాన్ని సరిచేయలేకపోతే, NSDLను సంప్రదించాలి.

### 5) నా అకౌంట్ స్టేట్‌మెంట్‌ను పోగొట్టుకుంటే ఏం చేయాలి?

మీరు చింతించాల్సిన పనేమీ లేదు. మీకు కావలసిన కాలవ్యవధి కోసం మీ స్టేట్‌మెంట్‌ను మరొకసారి ఇవ్వమని NSDL ను అభ్యర్థించవచ్చు. మీ స్టేట్‌మెంటను పోగొట్టుకోకుండా ఉండడానికి, రవాణాలో మాయం కాకుండా ఉండడానికి మీరు e-CASను ఉపయోగిస్తే సులువుగా ఉంటుంది. IDeAS మరియు మొబైల్ ఆప్ వంటి సౌకర్యాలను ఉపయోగించి మీరు ఎప్పుడు కావలిస్తే అప్పుడు మీ అకౌంట్ స్టేట్‌మెంటను చూడవచ్చు / డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

### 6) ఫ్రీజింగ్ ది అకౌంట్ అంటే ఏమిటి? దీనిని నేను ఏ విధంగా చేయవచ్చు?

డిమాట్ అకౌంట్‌లోని ఏ లావాదేవీ అయినా అకౌంట్ హోల్డరు నుండి సరైన సూచన లేనిదే జరగదు. దీనితో బాటుగా డి.పి. వద్ద డిపాజిటరీ సాఫ్ట్‌వేర్‌లో ఎంట్రీలు మేకర్ చెకర్ పద్ధతి ద్వారా ఏర్పడతాయి. అయినప్పటికీ తన అకౌంట్‌లో అభిలషణీయం కాని లావాదేవీలను నిరోధించడానికి డి.పి.కి లిఖిత అభ్యర్థనను సమర్పించడం ద్వారా మీరు మీ డిమాట్ అకౌంట్‌ను ఫ్రీజ్ చేయవచ్చు. ఈ కింద పేర్కొన్న ఫ్రీజ్ రకాలు అందుబాటులో ఉన్నాయి.

ఎ) డెబిట్‌లను మాత్రమే ఫ్రీజ్ చేయడం – తన డి.పి.కి ఫ్రీజింగ్ ఇన్‌స్ట్రక్షన్‌ను ఇవ్వడం ద్వారా డిమాట్ అకౌంట్‌దారు తన అకౌంట్‌ను డెబిట్‌ల వరకే ఫ్రీజ్ చేయవచ్చు. అయితే ఈ ఫ్రీజ్ కాలవ్యవధిలో అకౌంట్ హోల్డరు / బోనసు లేదా ఇతర కార్పొరేట్ చర్యల ద్వారా వచ్చే క్రెడిట్‌లను పొందుతూ ఉంటాడు.

బి) డెబిట్‌లు, క్రెడిట్‌లు రెండూ ఫ్రీజ్ అవడం – అకౌంట్ హోల్డరు తన అకౌంట్‌ను డెబిట్‌లు, క్రెడిట్‌లు రెండింటికి సంబంధించి ఫ్రీజ్ చేయవచ్చు. అకౌంట్ హోల్డరు అన్‌ఫ్రీజ్ ఇన్‌స్ట్రక్షన్ ఇస్తే తప్ప, ఆ అకౌంట్‌లో డెబిట్లు లేదా క్రెడిట్ల లావాదేవీలు జరగవు. చాలకాలం వరకు తమ అకౌంటును ఉపయోగించని క్లయింట్‌లకు ఈ సౌకర్యం లాభదాయకంగా ఉంటుంది. డెబిట్‌లను, క్రెడిట్‌లను అకౌంట్‌ను ఫ్రీజ్ చేయడం ద్వారా మీరు మీ అకౌంట్‌లోకి అనవసరపు క్రెడిట్‌లు చేరడాన్ని డెబిట్లను నిరోధించవచ్చు.

సి) అకౌంటులో ప్రత్యేకమైన ISIN (లు)లను ఫ్రీజ్ చేయడం – అకౌంట్ హోల్డరు మొత్తం అకౌంట్‌ను ఫ్రీజ్ చేయకుండానే 'డెబిట్' కోసం గాని, లేదా 'డెబిట్ మరియు క్రెడిట్' కోసం గాని ఒక ప్రత్యేక ISIN (సెక్యూరిటీ ఆఫ్ ఎ స్పెసిఫిక్ కంపెనీ)ని ఫ్రీజ్ చేయవచ్చు. ఈ రకమైన ఫ్రీజ్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నప్పుడు, ప్రత్యేక ISIN డెబిట్ లేదా డెబిట్ మరియు క్రెడిట్‌లు తప్ప మిగతా అన్ని సెక్యూరిటీల డెబిట్ లేదా క్రెడిట్ కొనసాగుతుంది. తన డిమాట్ అకౌంట్‌లో ఉన్న అన్ని సెక్యూరిటీలను క్లయింట్ ఉపయోగించుకోగలడు. ఒకవేళ ISIN కేవలం డెబిట్‌లనే ఫ్రీజ్ చేసేదైతే క్రెడిట్‌లను పొందగలడు.

డి) ఒక అకౌంట్‌లో ISIN కింద కలిగి ఉన్న సెక్యూరిటీలలో కొన్నింటిని ఫ్రీజ్ చేయవచ్చు. అకౌంట్ హోల్డరు తన అకౌంట్‌లోని ప్రత్యేక సెక్యూరిటీ యొక్క కొన్ని సెక్యూరిటీలను ఫ్రీజ్ చేయవచ్చు.

## 7) నా డి.పి. దివాళా తీస్తే లేదా వ్యవహారాలు ఆపివేస్తే ఏం జరుగుతుంది?

మీ డి.పి. దివాళా తీయడం లేదా వ్యవహారాలు ఆపివేయడం చాలా అరుదు. ఒకవేళ అట్లా జరిగితే అకౌంట్ హోల్డర్ల హక్కులను సంపూర్ణంగా రక్షిస్తారు. ఇట్లాంటి పరిస్థితిలో మీకిష్టమైన, నచ్చిన మరొక డి.పి.కి మీ వద్ద గల బాలెన్స్‌ను బదిలీ చేసుకొని, తిరిగి లావాదేవీలను కొనసాగించడానికి అవకాశముంటుంది.

## 8) డిపాజిటరీ వ్యవస్థలో డేటాను రక్షించడానికి NSDL తీసుకునే జాగ్రత్తలేవి?

డేటా సెక్యూరిటీ, డేటా ఇంటిగ్రిటీలకు NSDL అత్యధిక ప్రాముఖ్యతనిస్తుంది. ఈ విషయంలో NSDL అత్యున్నత ప్రమాణాలను పాటిస్తుంది. క్లయింటు డేటా వారి ఆస్తులను సంరక్షించడంలో డి.పి. కూడా అత్యున్నత ప్రమాణాలను పాటించాలి. ఈ సందర్భంలో NSDL చేపట్టిన కొన్ని విధానాలు ఇవి:

ఎ) డి.పి. స్థాయిలో, డిపాజిటరీ స్థాయిలో ప్రతిరోజూ కచ్చితంగా డేటా బాక్-అప్ తీసుకోవడం.

బి) ప్రతిరోజూ స్థానికంగా, డి.పి.లు, డిపాజిటర్ల రిమోట్ సైట్‌లో బాక్-అప్‌ని భద్రపరచడం.

సి) NSDL బాక్‌అప్ సైటును నిర్వహించడంతో బాటుగా, ఒకవేళ ఏవైనా ఆటంకం ఏర్పడితే వ్యవహారాలను కొనసాగించడానికి డిజాస్టర్ రికవరీ సైట్‌ను కూడా కొనసాగిస్తుంది.

డి) డాటా హేండిలింగ్, సైబర్ సెక్యూరిటీల వ్యవస్థకు సంబంధించి అత్యున్నత సదాచారాలను పాటిస్తారు.

ఇ) డిపాజిటరీ అనుస్థాపనలో ఉపయోగించే సౌకర్యాలు, ప్రసార వ్యవస్థ, క్రిటికల్ సాధనాలకు సంబంధించిన ఫాల్‌బార్ యంత్రాంగం.

ఎఫ్) డేటాను వృత్తి నైపుణ్యం గల, అర్హతలు గల స్పెషలిస్టులు అత్యాధునిక పద్ధతిలో డేటా సెంటర్ మానేజ్‌మెంట్‌లో భద్రపరుస్తారు.

జి) వివిధ స్థాయిలలో భౌతిక, తార్కికమైన అందుబాటు నిరోధకాలను అవలంబిస్తారు.

ఎచ్) డిపాజిటరీ వ్యవస్థలో క్రిటికల్ డేటా ఎంట్రీని మేకర్ చెకర్ పద్ధతిని ఉపయోగించి చేస్తారు.

ఐ) మంచి ఆచరణలను పాటిస్తూ NSDL సంస్థ ISO - 27001 సర్టిఫికెటు (ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ మానేజ్‌మెంట్ కోసం), ISO - 22301/2012 సర్టిఫికెటు (బిజినెస్ కంటిన్యూటీ మానేజ్‌మెంట్ సిస్టంలు) పొందింది.

## 9) డి.పి.లు నిర్దేశిత నియమాలకు అనుగుణంగా ఉన్నాయన్న విషయాన్ని NSDL ఏ విధంగా నిర్ణయిస్తుంది?

కనీసం ప్రతి సంవత్సరం NSDL అన్ని డి.పి.లను తనిఖీ చేస్తుంది. దీనితోబాటు డి.పి.లు తమ డిపాజిటరీ వ్యవహారాలను స్వతంత్ర, అర్హతలు గల ఆడిటర్ చేత ఆడిట్ చేయించాలి. ఈ ఆడిట్ రిపోర్టును సంవత్సరానికి రెండుసార్లు NSDL కు పంపాలి. SEBI కూడా డి.పి.లను తనిఖీ చేస్తుంది.

## 10) NSDL ఏదైనా ప్రభుత్వ అధికారం చేత నియమబద్ధం చేయబడుతుందా?

SEBI చేత సెక్యూరిటీ డిపాజిటరీగా వ్యవహరించడానికి అధికారం పొందిందే NSDL.

కంపెనీల చట్టం, 2013 ప్రకారం చేసే ఆడిట్‌లతో బాటు SEBI కూడా NSDL ను ఆవర్తిత తనిఖీ చేస్తుంది.

## 11) డిపాజిటరీ ఆపరేషన్స్ కోసం ఏదైనా ఇన్స్యూరెన్స్ రక్షణ ఉందా?


NSDL డి ప్.ల తరపున ఇన్స్యూరెన్సు రక్షణను కల్పిస్తుంది.

## ఎక్కువ సమాచారం

### లభించని షేర్లు / డివిడెండ్ రిఫండ్‌ను క్లెయిమ్ చేయడం.

ఏ కారణం వల్లనైనా ఏడు సంవత్సరాల పాటు డివిడెండ్లు, షేర్లు ఆదాయం లేకుండా, క్లెయిమ్ చేయకుండా ఉన్నట్లయితే ఆయా షేర్లు, డివిడెండ్‌లు ఆయా కంపెనీల నుండి ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (IEPF) అథారిటీకి బదిలీ అవుతాయి. IEPF ఒక చట్టబద్ధమైన సంస్థ. 2013 ప్రకారం ఏర్పాటు చేశారు.

సొమ్ము చెల్లించని డివిడెండ్లు మరియు / లేదా అన్‌క్లెయిమ్డ్ షేర్లను పొందడానికి పెట్టుబడిదారు కాని లేదా అతని / ఆమె అధీకృత ప్రతినిధి కాని IEPF అథారిటీకి క్లెయిమ్‌ను దాఖలు చేయాలి. క్లెయిమ్‌ను ధృవపరిచిన తరువాత కంపెనీ ఆ క్లెయిమ్‌ను IEPF అథారిటీకి పంపుతుంది. IEPF అథారిటీ పెట్టుబడిదారు లింక్ చేసిన బ్యాంకు అకౌంట్‌కు ఎలక్ట్రానిక్ బదిలీ ద్వారా రిఫండ్‌ను ఇవ్వడం ప్రారంభిస్తుంది. క్లెయిమ్ షేర్ల కోసమైతే, క్లెయిమ్ ఫారంలో పేర్కొన్న డీమాట్ అకౌంట్‌లోకి జమ చేయబడతాయి. ఈ ప్రక్రియ మొత్తాన్ని, కావలసిన డాక్యుమెంట్‌లను పటం సంఖ్య 8లో చూపడమైంది. ఒక ఫైనాని&షయల్ సంవత్సరంలో ఒక అప్లికెంటు ప్రతి కంపెనీకి ఒక క్లెయిమ్‌ను మాత్రమే దాఖలు చేయగలడు. ఇంకా ఎక్కువ సమాచారం కోసం http://www.iepf.gov.in/.ను దర్శించండి. ప్రతి కంపెనీ తన వెబ్‌సైట్‌లో అన్‌క్లెయిమ్డ్ షేర్లు, డివిడెండ్‌ల వివరాలను ప్రకటించాలన్న విషయం గుర్తుంచుకోండి.


క్లెయిమ్ విధానం
స్టెప్ 1
IEPF-5 ఫారంను డౌన్‌లోడ్ చేయండి
www.iepf.gov.in
స్టెప్ 2
ఫారంను అప్‌లోడ్ చేయాలి
1) అప్‌లోడ్ లింక్ మీద నొక్కి ఫారంను అప్‌లోడ్ చేయండి.
2) 'అక్‌నాలెడ్జ్‌మెంట్', మరియు 'ఎస్ఆర్ఎన్' ను భద్రత పరచండి.
స్టెప్ 3
ఫారంను ప్రింట్ చేయడం
సబ్‌మిట్ చేసిన ఫారంను ప్రింట్ తీసుకోవాలి
స్టెప్ 4
ప్రింట్ తీసిన ఫారం, ఇతర పత్రాలను రిజిస్టర్డ్ ఆఫీస్‌లో కంపెనీ యొక్క నోడల్ ఆఫీసర్ వద్ద సబ్‌మిట్ చేయాలి
దావాను ధృవీకరించిన తర్వాత, రిఫండ్‌ను ఎలక్ట్రానిక్ బదిలీ ద్వారా లేదా హక్కుదారు యొక్క డిమాట్ ఖాతా ద్వారా హక్కుదారుకి బదిలీ చేయబడుతుంది.

**పటం 8**

## సెక్యూరిటీల బదిలీకి డిమాట్ తప్పనిసరి.

ఏప్రిల్ 1, 2019 నుండి జాబితాలో గల కంపెనీల సెక్యూరిటీలను బదిలీ చేయాలంటే కేవలం డీమ్యాట్ రూపంలోనే చేయాలని SEBI నిర్బంధాచారణ నియమం చేసింది. మీ వద్ద జాబితాలో గల కంపెనీల షేర్లు భౌతిక రూపంలో ఉన్నట్లయితే, మీరు వాటిని మరొకరికి బదిలీ చేయాలని అనుకొంటే ఏప్రిల్ 1,2019 నుండి మీరు వాటిని డిమాట్ రూపం లోకి మార్చిన తరవాతనే బదిలీ చేయగలరు. ఈ తేదీ నుండి కేవలం ప్రసారం (షేర్ హెూల్డర్ చనిపోతే షేర్ ను బదిలీ చేయడం), ట్రాన్స్‌పొజిషన్ (షేర్ హెూల్డర్ల పేర్ల క్రమంలో మార్పు) సందర్భాలలో మాత్రమే భౌతిక రూపంలో షేర్ల బదిలీ అంగీకరిస్తారు. అందుకే, సాధ్యమైనంత త్వరగా డీమ్యాట్ అకౌంట్ తెరచి మీ షేర్లను డీమ్యాట్ రూపంలోకిమార్చుకోవడం మంచిది.

### జాబితాలోలేని కంపెనీలకు కూడా డిమాట్ తప్పనిసరి

జాబితాలోలేని కంపెనీయులే డిపాజిటరీ వ్యవస్థలో చేరాలని, వారి షేర్లు డిమాట్ రూపంలో లభ్యమవ్వాలని నిర్దేశిస్తూ సెప్టెంబర్ 10, 2018న కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వును జారీ చేసింది. ఇప్పటినుండి ఈ కంపేలీల షేర్లు కేవలం డిమాట్ రూపంలోనే ఇష్యూ చేయబడతాయి. ఈ రెండు కాంక్షితాలు అక్టోబర్ 2,2018 నుండి అమలులోకి వస్తాయి. ఈ కంపెనీలలో షేర్లు గల వారు తమ హెూల్డింగులను డిమాట్ రూపంలోకి మార్చుకోవడం ద్వారా సంబంధిత లాభాలను పొందవచ్చు. మీకు ఇప్పటికే డిమాట్ అకౌంట్ ఉన్నట్లయితే ఈ షేర్ లను పెట్టడానికి మరొక డిమాట్ అకౌంట్ తెరవనవసరం లేదు. భౌతిక రూపంలో ఉన్న మీ పెట్టుబడిని అదే డిమాట్ అకౌంట్‌లో డిమాట్ రూపంలోకి మార్చవచ్చు. ఐతే హెూల్డింగ్‌ల రూపం ఒకే రకంగా ఉండాలి.

## పెట్టుబడిదారులకుఅవగాహనా కార్యక్రమాలు

పెట్టుబడిదారులకు అవగాహనా కార్యక్రమాలను దేశమంతటా NSDL నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు http://nsdl.co.on/Investor-Awareness-Programmes.php. లో లభ్యమవుతాయి. మీ హౌసింగ్ సొసైటిలో గాని, సంస్థలో గాని, కంపెనీలో గాని, నగరంలో గాని పెట్టుబడిదారుల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయదలచుకొంటే మాకు ఉత్తరం ద్వారా info@nsdl.co.in చిరునామాకు తెలపండి.

## పెట్టుబడిదారులకు NSDL న్యూస్ లెటర్

పెట్టుబడిదారులకు, డీమాట్ అకౌంట్‌దారులకు NSDL యొక్క ఉత్పత్తులు/సేవలు, డిపాజిటరీ యొక్క ఇతర ముఖ్యమైన లక్షణాలకు సంబంధించిన అధునాతన సమాచారాన్ని ఇవ్వడానికి NSDL "ఫైనాన్షియల్ కేలేడియోస్కోప్" అనే న్యూస్ లెటర్‌ను ప్రతి నెలా వెలువరిస్తుంది. మీ ఇ-మెయిల్ ఐడిని http://nsdl.co.in/c-nesletter.php కే పంపడం ద్వారా మీరీ న్యూస్ లెటర్ ను పొందవచ్చు.

ఈ న్యూస్ లెటర్ యొక్కపాత సంచికలను http://nsdl.co.in/publications/nest.php. లో చదువవచ్చు.

## వ్యథా నివారణ [Grievance Redressal]

పెట్టుబడిదారులకు గల వ్యథలను, పిర్యాదులను విచారించడానికి SEBI మరియు NSDL లకు నియత వ్యవస్థ ఉంది. మీకు ఏద్దైనా సమస్య గాని లేదా ఫిర్యాదు గాని ఉంటే మొట్ట మొదట మీ స్టాక్ బ్రోకర్ లేదా డి.పి. ని సంప్రదించండి. మీ స్టాక్ బ్రోకర్ లేదా డి.పి. ని సంప్రదించడానికి కావలసిన వివరాలు వారు మీకిచ్చిన డాక్యుమెంట్లలో లేదా వారి వెబ్ సైట్ లలో ఉంటాయి. వారు సూచించిన పరిష్కారం తో మీరు సంతృప్తి చెందనట్లయితే లేదా నిర్ణీత కాల వ్యవధిలో వారు పరిష్కారాన్ని సూచించక పోతే మీరా విషయాన్ని సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజి లేదా డిపాజిటరీ దృష్టికి తీసుకొని వెళ్ళవచ్చు. లేదా ఈ విషయాన్ని SEBI కి ఆన్‌లైన్‌లో http://scores/gov.in/scores/Welcome.html లో ఫిర్యాదు చేయవచ్చు.

మీ డిమాట్ అకౌంట్ కు సంబంధించిన సమస్యలు/ ఫిర్యాదులను ఈ పుస్తకంలో ఇచ్చిన పోస్టల్ చిరునామాకు ఉత్తరం రాయడం ద్వారా NSDL కు తెలియ జేయవచ్చు.

## ఇతర పెట్టుబడిదారు కేంద్రిత సేవలు

### నేషనల్ స్కిల్స్ రిజిస్ట్రీ [NSR]

భారతీయ ఐ.టి. మరియు ఐ.టి. ఎస్. లేదా బి.పి.ఓ. పరిశ్రమ లో ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు, భవిష్యత్తులో పని చేయబోయే ఉద్యోగుల సమాచారానికి సంబంధించిన ఫాక్ట్-షీట్ ను హోస్టింగ్ చేసే వెబ్-ఆధారిత సంస్థే NSR. దీనిని NASSCOM చొరవ తో ప్రారంభించారు. ఇంకా ఎక్కువ వివరాలకు http://nationalskillregistry.com/ ని దర్శించండి.

## KYC **రిజిస్ట్రేషన్ ఏజెన్సీ** [KRA]

పెట్టుబడిదారుల కేంద్రీకృత KYC రికార్డుల అప్లోడ్ మరియు డౌన్ లోడ్ చేస్తుంది. ఇంకా ఎక్కువ వివరాల కోసం http://kra.ndml.in/ ను దర్శించండి.

## **నేషనల్ అకాడమిక్ డిపాజిటరీ** [NAD]

విద్యార్థులకు, నిర్ధారణ చేసే వారికి, విద్యాసంస్థలకు డిజిటైజ్ చేయబడిన ప్రామాణిక ప్రమాణ పత్రాలు అందుబాటులో ఉంటాయి. ఇంకా ఎక్కువ వివరాలకు http://nad.ndml.in/ ను దర్శించండి.

## NIR **అకౌంట్** [ఇ-ఇన్సురన్సు అకౌంట్]

ఇన్సూరన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ అఫ్ ఇండియా [IRDAI] తరపున నేషనల్ ఇన్సూరన్స్ రిపాజిటరీ [NIR] ని NDML ఏర్పాటు చేసింది. అన్ని ఇన్సూరన్స్ పాలసీలను ఒకే ఐ-ఇన్సూరన్స్ అకౌంట్ [e-IA] లో ఎలక్ట్రానిక్ రూపంలో పొందడానికి, ఇన్సూరన్స్ చేసిన వ్యక్తి ఒకే లాగ్-ఇన్తో అన్ని ఇన్సూరన్స్ పాలసీలను చూసుకోవడానికి ఇది వీలు కలుగ జేస్తుంది. ఇంకా ఎక్కువ వివరాల కోసం http://www.nir.ndml.in/ ను దర్శించండి.

ఈ సేవలను NSDL డేటా బేస్ మానేజ్మెంట్ లిమిటెడ్ [NDML] అందిస్తుంది. ఇది నూటికి నూరు శాతం NSDL యొక్క కంపెని.

## NSDL ను సంప్రదించండి

- ఏదైనా సమాచారానికి లేదా ఫిర్యాదు కొరకు https://www.epass.nsdl.com/epass/complaints/websitecomplaints.aspx
- ఫిర్యాదుల కొరకు ఇ–మెయిల్ ఐడీ relations@nsdl.co.in
- ఇతర సమాచారానికి / వివరణలకు కొరకు ఇ–మెయిల్ ఐడీ info@nsdl.co.in
- డిమాట్ అకౌంట్ హోల్డర్ల సహాయానికి టోల్ ఫ్రీ నంబర్ 1800 222 990

## NSDL కార్యాలయాలు

| | |
|---|---|
| ప్రధాన కార్యాలయం | ట్రేడ్ వరల్డ్, 'ఎ' వింగ్, 4వ అంతస్తు,<br>కమల మిల్స్ కాంపౌండ్, లోయర్ పరేల్,<br>ముంబాయి – 400013<br>ఫోన్ – (022) 24994200 |
| బ్రాంచి కార్యాలయాలు | |
| అహ్మదాబాద్ | 402, 4వ అంతస్తు,<br>హెరిటైజ్ హొరైజన్,<br>ఆఫ్. సి.జి. రోడ్, నవరంగ్‌పుర<br>అహ్మదాబాద్ – 380009<br>ఫోన్ – (079) 26461375 |

| | |
|---|---|
| బెంగళూరు | ఆఫిస్ నం. 106, డిబిఎస్ హౌస్ 26,<br>కన్నింగ్‌హామ్ రోడ్, బెంగళూరు-560052<br>ఫోన్ - (080) 40407106 |
| చెన్నై | 6ఏ, 6వ అంతస్తు, కెన్సెస్ టవర్స్,<br>నం. 1 రామకృష్ణ స్ట్రీట్, నార్త్ ఉస్మాన్ రోడ్,<br>టి.నగర్, చెన్నై - 600017<br>ఫోన్ - (044) 2814 3917/11 |
| హైదరాబాద్ | ఆఫిస్ నం. 123,<br>హైదరాబాద్ రెగస్ మిడ్ టౌన్,<br>మొదటి అంతస్తు, మిడ్ టౌన్ ప్లాజా<br>రోడ్ నం. 1, బంజారా హిల్స్<br>హైదరాబాద్ - 500033<br>ఫోన్ - (040) 44334178 |
| కొచ్చి | సూట్ నం. ఎస్-105,<br>మొన్‌లాష్ బిజినెస్ సెంటర్,<br>4వ అంతస్తు, క్రిసెన్స్ టవర్స్,<br>ఎన్ఎచ్ 47, చంగంపుజ నగర్ పోస్ట్,<br>కొచ్చి - 682033<br>ఫోన్ - (0484) 2933075 |
| కోల్‌కత | యూనిట్ 2ఇ, 2వ అంతస్తు, ది మిల్లెనియం,<br>235/2ఏ, ఎ.జె.సి బోస్ రోడ్,<br>కోల్‌కత - 700020<br>ఫోన్ - (033) 22904243<br>(033) 22904246 |

| | |
|---|---|
| న్యూ ఢిల్లీ | యూనిట్ నం. 601, 603, 604,<br>6వ అంతస్తు, టవర్ – ఎ,<br>నౌరంగ్ హౌజ్, కస్తూర్బా గాంధీ మార్గ్,<br>కనాట్ ప్లేస్,<br>న్యూ ఢిల్లీ – 110001<br>ఫోన్ – (011) 23353814<br>(011) 23353815 |

# ఉపయోగపడే లింక్‌లు

http://www.ncfe.org.in/

https://investor.sebi.gov.in/

https://www.irdai.gov.in/

https://www.nism.ac.in/

https://www.pfrda.org.in/index1.cshtml?lsid=854

https://www.rbi.org.in/FinancialEducation/Home.aspx

www.nsdl.co.in

## ఉపయోగించిన సంక్షిప్తాలు

| | |
|---|---|
| BSDA | బేసిక్ సర్వీసెస్ డిమాట్ అకౌంట్ |
| BSE | బిఎస్ఇ లిమిటెడ్ (పూర్వం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లిమిటెడ్‌గా పిలవబడేది) |
| CAS | కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ |
| CKYC | సెంట్రల్ కెవైసి |
| CRF | కన్వర్షన్ రిక్వెస్ట్ ఫారం |
| DIS | డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ |
| DP | డిపాజిటరీ పార్టిసిపెంట్ |
| DRF | డీమెటీరియలైజేషన్ రిక్వెస్ట్ ఫారం |
| G-Sec | గవర్నమెంట్ సెక్యూరిటీస్ |
| IDeAS | ఇంటర్నెట్ బేస్డ్ డిమాట్ అకౌంట్ స్టేట్‌మెంట్ |
| IEPF | ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ అథారిటీ |
| IFSC | ఇండియన్ ఫైనాన్షియల్ సిస్టం కోడ్ |
| IPO | ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ |
| IRDAI | ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ |
| ISIN | ఇంటర్నేషనల్ సెక్యూరిటీస్ ఐడెంటిఫికేషన్ నంబర్ |
| KRA | కెవైసి రెజిస్ట్రేషన్ ఏజెన్సీ |

| | |
|---|---|
| KYC | నో యువర్ కస్టమర్ |
| LAS | లోన్ అగెనెస్ట్ షేర్స్ Loan Against Shares |
| NAD | నేషనల్ అకాడమిక్ డిపాజిటరీ |
| NDML | ఎన్ఎస్‌డిఎల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ |
| NFO | న్యూ ఫండ్ ఆఫర్ |
| NIR | నేషనల్ ఇన్స్యూరెన్స్ రిపాజిటరీ |
| NRI | నాన్ రెసిడెంట్ ఇండియన్ |
| NSDL | నేషనర్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ |
| NSE | నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ |
| NSR | నేషనల్ స్కిల్స్ రెజిస్ట్రీ |
| PAN | పర్మనెంట్ అకౌంట్ నంబర్ |
| POA | పవర్ ఆఫ్ అటార్నీ |
| RRF | రీమెటీరియలైజేషన్ రిక్వెస్ట్ ఫారం |
| RTA | రెజిస్ట్రార్ టు ఎన్ ఇష్యూ అండ్ షేర్ ట్రాన్స్ఫర్ ఏజెంట్ |
| SEBI | సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా |
| SGB | సావరెయిన్ గోల్డ్ బాండ్ |
| SIP | సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ |
| SLBS | సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్ స్కీమ్ |
| SMS | షార్ట్ మెసేజ్ సర్వీస్ |
| SOA | స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంట్ |

ఈ ప్రచురణ NSDL ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్ ట్రస్ట్ యొక్క ఒక చొరవ.

నిరాకరణ – ఈ బుక్లెట్ను పెట్టుబడి సంఘం యొక్క సాధారణ ఆసక్తిలో NSDL చేత తయారు చేయబడింది. ఈ పుస్తకంలో అందించిన సమాచారం వివిధ వనరుల నుండి సంగ్రహించబడింది మరియు పెట్టుబడుల నిర్ణయాలు మరియు / లేదా చట్టపరమైన చర్యలను అనుసరించడం కోసం తీసుకోవలసిన అవసరం లేదు. ఇది వర్తించే అన్ని నియమాలను మరియు నియమాలను కవర్ చేయడానికి ఉద్దేశించినది కాదు. పాఠకులు ఈ బుక్లెట్ను సాధారణ విద్యా ప్రయోజనాల కోసం మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. ఎన్ ఎస్ డి ఎల్ మరియు దాని సేవలపై మరింత సమాచారం www.nsdl.co.in లో అందుబాటులో ఉంది.

మీరు ఈ బుక్లెట్లో ఏదైనా దోషాన్ని లేదా దోషాన్ని గమనించినట్లయితే, దయచేసి దాన్ని మా దృష్టికి తీసుకురావడానికి info@nsdl.co.in లో వ్రాయండి.

1.2, మార్చ్ 2019 ప్రచురణ